జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 129 | హైదరాబాద్, జులై 23 ఆదివారం 2023 | 8 పేజీలు | వెల : 5.00




ఈశాన్య రాష్ట్రంలో...

హక్కులు లేని అరాచకత్వం

# తగలబడుతున్న మానవత్వం..

హైదరాబాద్: సరిహద్దుల్లో యుద్ధాన్ని ఆపగలుగుతున్నాం.. శత్రు దేశాలకు స్నేహహస్తం అందిస్తున్నాం.. కానీ సాటి మనిషిని మాత్రం మనిషిగా చూడలేకపోతున్నాం. మణిపూర్ ఘటన ఇందుకు ఓ ప్రత్యక్ష సాక్ష్యం. ఇద్దరు మహిళలను నడిరోడ్డుపై నగ్నంగా ఊరేగిస్తూ అత్యాచారం చేసిన ఘటన యావత్ దేశాన్ని నివ్వెరపరిచింది. అత్యాధునిక కాలంలో రాతియుగపు ఆలోచనలకు అద్దం పట్టిన సంఘటన ఇది. ఈ దారుణానికి ఒడిగట్టిన కిరాతకులకు కఠిన శిక్ష వేస్తామని పాలకులు ప్రకటించారు. మణిపూర్ సీఎం బీరెన్ సింగ్ చెబుతున్నట్టు ఉరిశిక్ష పడుతుందా? లేదా? పక్కనపెడితే ఏ పురాణాల్లోనూ కనిపించని, వినిపించని అత్యంత హేయమైన ఈ వికృతక్రీడకు అవకాశం ఇచ్చింది ఎవరు అనేది చర్చ జరగాలి.

**ఎవరిది బాధ్యత..!**

మే 2న మణిపూర్‌లో అల్లర్లు చెలరేగిన తర్వాత భద్రతా బలగాలు భారీగా మోహరించాయి. అయినా బహిరంగంగా నిస్సిగ్గుగా మహిళల పట్ల ఇలా ఎలా ప్రవర్తించగలిగారనేది అందరినీ వేధిస్తున్న ప్రశ్న. ఇంతటి ఉన్మాదం, దారుణం జరిగినా చర్యలు తీసుకోవాల్సిన వ్యవస్థలు తేలిగ్గా తీసుకున్నారనేది హక్కుల సంఘాలు ఆందోళన. నిర్భయ ఘటనలా ఇదేమీ అర్ధరాత్రి బస్సులో జరగలేదు. చీకటి గదిలో నిర్బంధించి మరీ దారుణానికి ఒడిగట్టలేదు. అందరి ముందు పట్టపగలు వందల మంది పురుషులు ఇద్దరు మహిళలను నగ్నంగా పరేడ్ చేస్తుంటే కనీసం ఆపే ప్రయత్నం ఎవరూ చేయలేదు. తెలిసి కూడా పోలీసులు కేసు పెట్టలేదు. వీడియో వైరల్ అయిన తర్వాత మాత్రమే ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది అంటే అర్థం ఏంటి? ఈ పాపం తెలిసి ఆపలేని యంత్రాగానిదా? ఏమీ పట్టనట్టు మొద్దునిద్రలో ఉన్న స్థానిక ప్రభుత్వానిదా..? ఘటన జరిగిన తర్వాత కఠిన చర్యలు గురించి మాట్లాడుతున్న సీఎం బీరేన్ సింగ్ అల్లర్లు మొదలైన తర్వాత చర్యలు తీసుకుని ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదనేది అంగీకరించాల్సిన సత్యం.

**విపత్తులతో రాజకీయం..**

బడుగుబలహీన వర్గాలు, దళితులు, ఎస్టీలు ఇప్పటికీ చాలాప్రాంతాల్లో అంటరానివారిగానే బతుకు లీడుస్తున్నారు. వివక్షదాడులకు బలి అవుతున్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం అమల్లో ఉన్నా సమానహక్కులను, సమన్యాయం ఆయా వర్గాలకు అందనిద్రాక్షగానే మారింది. పీడిత వర్గాల హక్కులు కాలరాస్తూనే ఉన్నారు. అస్పృశ్యతను అరికట్టేందుకు కలిసికట్టుగా నడవాల్సిన రాజకీయ పార్టీలు వాటిని ఆలంబనగా చేసుకుని అధికారపీఠాలు దక్కించుకుంటున్నాయి. వారిలో రాజ్యాంగ స్ఫూర్తి, ప్రజాస్వామ్యపద్ధతి, చిత్తశుద్ధి కించిత్ కనిపించడం లేదు. ఓ ఘటన జరిగితే రాజకీయంగా ఎలా ఉపయోగపడుతుందని ఆలోచిస్తున్నాయి పార్టీలు.

(మిగతా 6లో..)

## దివ్యాంగులకు పెన్షన్ రూ.4016



హైదరాబాద్, జూలై 22: దివ్యాంగులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. దివ్యాంగులకు అందించే ఆసరా పింఛను రూ.4016కు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పెరిగిన పింఛనును వచ్చే నెల నుంచి అమలులోకి తీసుకురానున్నారు. ఈ ఆసరా పింఛను వల్ల ఐదు లక్షల మంది దివ్యాంగులు లబ్ధిపొందుతారు. దీంతోపాటు పలు అంశాలపై సచివాలయంలో మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు( కేసీఆర్) భేటీ అయ్యారు. దివ్యాంగులకు ఆసరా పింఛనుతోపాటు పలు అంశాలపై మంత్రులు, అధికారులతో సీఎం కేసీఆర్ సమీక్ష జరిపారు.అయితే ఇప్పటి వరకు దివ్యాంగులకు పెన్షన్ కింద రూ. వెయ్యి పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. గతంలో ఇస్తున్న పెన్షన్‌ను రూ.3,016 నుంచి రూ.4,016కి తెలంగాణ ప్రభుత్వం పెంచింది. ఇకపై వచ్చే నెల నుంచి దివ్యాంగులు నెలకు రూ.4016 పెన్షన్‌ను అందించనుంది. దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యధిక పింఛన్లు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని వాపోయారు.

## 712 కోట్ల ఫ్రాడ్.. ఉగ్ర లింకులు...

హైదరాబాద్, జూలై 22: రోజురోజుకూ సైబర్ మోసాలు పెరుగుతూనే ఉన్నాయి. సైబర్ క్రైమ్ గురించి నిత్యం ప్రజలను హెచ్చరించినా.. ప్రతీ రోజు అలాంటి వాటికి బలవుతూనే ఉన్నారు. మోసగాళ్లు ఎప్పటికప్పుడు కొత్త మార్గాలను వెతుకుతు జనాల డబ్బులను కొల్లగొడుతున్నారు. రీసెంట్‌గా దుబాయ్, చైనా కేంద్రంగా అనేక మందిని మోసం చేసి.. 712 కోట్ల ఫ్రాడ్ చేసిన ముఠా గుట్టును హైదరాబాద్ సైబర్ క్రైమ్ డిపార్ట్‌మెంట్ బయట పెట్టింది. తక్కువ మొత్తంలో పెట్టుబడి పెడితే.. ఇనిస్టంట్‌గా భారీగా లాభం వస్తుందంటూ పలువురిని బుట్టలో వేసుకున్నారు సైబర్ మోసగాళ్ళు. ఒకరిద్దరు కాకుండా దేశవ్యాప్తంగా 15 వేల మందిని మోసం చేసి 712 కోట్ల రూపాయలు కొల్లగొట్టారు..



టెలిగ్రామ్, వాట్సాప్ ద్వారా మెసేజులు పంపుతూ టాస్క్‌ని కంప్లీట్ చేస్తే భారీ లాభాలు వస్తాయంటూ వందల కోట్లు కొల్లగొట్టారు. సామాన్య ప్రజలతో పాటు.. ఉద్యోగస్తులు, వ్యాపారులు కూడా వీరి వలలో చిక్కుకున్నట్లు పోలీసులు చెప్పారు. దుబాయ్, చైనాకి చెందిన వారు ఇండియాలో ఏజెంట్లను నియమించుకొని ఈ ఫ్రాడ్ చేస్తున్నారని తెలిపారు సీపీ సీవీ ఆనంద్. షెల్ కంపెనీలు, బ్యాంక్ అకౌంట్స్ ఓపెన్ చేసి.. ఫ్రాడ్ చేసిన డబ్బును ఆ అకౌంట్స్‌కి తరలిస్తున్నట్లు చెప్పారు.. ఇక్కడ కలెక్ట్ చేసిన సొమ్మును క్రిప్టో కరెన్సీ రూపంలో మార్చి దుబాయ్‌కు తరలిస్తున్నారు. అక్కడి నుంచి ఆ సొమ్ము చైనాకు వెళ్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ తరహాలో బయటపడిన సైబర్ మోసం ఇదే తొలిసారని.. అందుకే ఇలాంటి నేరాలపై జాతీయ స్థాయిలో సమన్వయం చేసుకొని వెళ్లాల్సి ఉందని కమీషనర్ సీవీ ఆనంద్ చెప్పారు. ఈ కొత్త తరహా మోసంపై కేంద్ర ప్రభుత్వానికి కూడా నివేదించనున్నట్లు ఆయన తెలిపారు. సైబర్ మోసాలపై ఎంత అప్రమత్తం చేసినా.. ప్రజలు మోసపోతూనే ఉన్నారని సీవీ ఆనంద్ అన్నారు. ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు ఇలాంటి మోసాల బారిన పడటం ఆందోళన కలిగిస్తున్నదని చెప్పారు. దుబాయ్, చైనాలకు చెందిన ఫ్రాడ్ స్టర్స్‌కి సహాయపడుతున్న అహ్మదాబాద్, ముంబై, హైదరాబాద్‌కు చెందిన 9 మందిని అరెస్ట్ చేశామని తెలిపారు సీపీ. వీరిదగ్గరి నుంచి సెల్ ఫోన్స్, ల్యాప్టాప్స్, సిమ్ కార్డ్స్, షెల్ కంపెనీ వివరాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. హిజ్బుల్ తీవ్రవాదులు ఉపయోగించే క్రిప్టో వెబ్సైట్‌కి.. ఈ ఫ్రాడ్ డబ్బులు వెళ్లినట్లు గుర్తించమన్నారు. ఈ విషయంపై NIA కి సమాచారమిచ్చామని వాళ్ళు ఇన్వెస్టిగేట్ చేసే అవకాశముందన్నారు. బ్యాంక్ అకౌంట్స్ ఓపెన్ చేసేటప్పుడు బ్యాంక్ అధికారులు వేరిఫికేషన్ టైట్ చేయాలని సూచించారు సీపీ.. ఫేక్ ఐడీల ద్వారా చాలా అకౌంట్స్ ఓపెన్ చేసి% ఇలాంటి ఫ్రాడ్ మనీ కోసం వాడుకుంటున్నారన్నారు.



## వికారాబాద్‌లో రైల్వే బ్రిడ్జికి 90 కోట్లు మంజూరు..

### జీవో అందజేసిన కేసీఆర్


వికారాబాద్, : వికారాబాద్ జిల్లా కేంద్రంలో ప్రజలు ఎదర్కొంటున్న ప్రధాన సమస్య అయిన రైల్వే వంతెన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవతీసుకుంది. చాలా కాలం ఉన్న ఈ సమస్యను పరిష్కరించేందుకు ఇక్కడ బ్రిడ్జి నిర్మించనున్నారు. దీనికి గాను రాష్ట్ర ప్రభుత్వం తరపున 96 కోట్లు నిధులు మంజూరు చేశారు సీఎం కేసీఆర్. ఈమేరకు శనివారం దీనికి సంబంధించిన జీవో కాపీని చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ కు సీఎం కేసీఆర్ అందజేశారు. రైల్వే వంతెన నిర్మాణానికి నిధులు ఇస్తూ జీవో జారీ చేసినందుకు ఎమ్మెల్యే ఆనంద్ కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణలో పెరుగుతున్న వాహనాలు..

### రవాణాశాఖకు భారీగా ఆదాయం



హైదరాబాద్, : తెలంగాణ రాష్ట్రంలో వాహనాల సంఖ్య రోజురోజుకూ గణనీయంగా పెరుగుతోంది. ప్రభుత్వం ప్రజా రవాణాను ఎంతగా పటిష్ట పరుస్తున్నా ప్రజలు వ్యక్తిగత వాహనాల పైనే ఎక్కువ మొగ్గు చూపుతున్నారు. కొరోనా తరువాత వ్యక్తిగత భద్రత కోసం ప్రజలు సొంత వాహనాల పైనే ఆధారపడుతున్నారు. ద్విచక్రవాహనాలు, కార్లు ఇలా ఎవరికి వారు వారి ఆర్థిక సామర్థ్యాన్ని బట్టి వాహనాలు కొనుగోలు చేస్తున్నారు. ప్రతీ ఏటా ద్విచక్ర వాహనాలు, కార్ల ధరలు పెరగడంతో పాటు పెట్రోల్, డీజిల్ ధరలు కూడా ఆకాశాన్నంటుతున్నప్పటికీ రాష్ట్రంలో వాహనాల కొనుగోళ్లు ఏమాత్రం తగ్గడం లేదు.కాలుష్యంతో పాటు ఇంధన ఖర్చులను తగ్గించేందుకు ఎలక్ట్రిక్ వాహనాలు అందుబాటులోకి వచ్చినప్పటికీ అవి అంతగా ప్రజాదరణను పొందలేక పోతున్నాయి.రాష్ట్ర రవాణా శాఖ తాజాగా విడుదల చేసిన గణాంకాల ప్రకారం తెలంగాణ ఏర్పాటైనప్పటికి రాష్ట్రంలో కేవలం 71 లక్షల 52 వేల వాహనాలున్నాయి. కాగా రాష్ట్రం ఆవిర్భవించిన గత తొమ్మిదేళ్లలో వాటి సంఖ్య ఏకంగా కోటి 53 లక్షలు దాటింది. అయితే, అందులో ద్విచక్ర వాహనాలు దాదాపు మూడో వంతు ఉండటం గమనార్హం. పెరిగిన వాహనాలలో 73.7 శాతం ద్విచక్ర వాహనాలు కాగా, మిగతా 13 శాతం కార్లు ఉన్నాయి.ఆ తరువాతి స్థానాన్ని ట్రాక్టర్లు ఆక్రమించాయి. తెలంగాణ ప్రజలు సౌకర్యవంతమైన జీవితానికి అలవాటు పడటంతో పాటు సొంత రవాణా వ్యవస్థను ఏర్పాటు చేసుకుంటే సమయం కూడా ఆదా అవుతుందన్న భావనలో ప్రజలు ఉన్నారని ఇందులో భాగంగానే రోడ్లపైకి భారీ సంఖ్యలో వాహనాలు వస్తున్నాయని రవాణా శాఖ అధికారులు పేర్కొంటున్నారు. మరోవైపు, రోజురోజుకూ పెరుగుతున్న వ్యక్తిగత వాహనాల వినియోగం కారణంగా అమ్మకాలు, రిజిస్ట్రేషన్లతో రవాణా శాఖకు కూడా ఆదాయం భారీగానే వస్తోంది.గడచిన తొమ్మిదేళ్లలో రవాణా శాఖ ఆదాయం ఏకంగా 320 శాతం పెరిగినట్లు అధికారులు పేర్కొంటున్నారు. అందులోనూ గత ఏడాదితో పోలిస్తే ఈసారి 52 శాతానికి పైగా ఆదాయం వచ్చినట్లు సమాచారం. (మిగతా 6లో..)



## ఆగస్టు 6న జరిగే సిఐటియు జిల్లా మహాసభను జయప్రదం చేయండి

**సిఐటియు జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్**




ఆసిఫాబాద్ జిల్లా జూలై 22 (ప్రజాపాలన, ప్రతినిధి) : ఆగస్టు 6వ తేదీన జిల్లాలోని కాగజ్ నగర్ లో జరిగే సిఐటియు జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముంజం శ్రీనివాస్, అల్లూరి లోకేష్, రాజేందర్,లు మాట్లాడుతూ ఆగస్టు 6న కాగజ్ నగర్ పట్టణంలో జరుగు మహాసభలకు కార్మికులు తరలి వచ్చి జయప్రదం చేయాలని, ఈ మహాసభలకు జిల్లాలో ఉన్న మేధావులు, అభ్యుదయవాదులు, కార్మిక శ్రేయోభిలాషులు, సహకారాన్ని అందించి, కార్మిక వర్గం కోసం పోరాటం చేస్తున్న సిఐటియు మహాసభలకు తరలిరావాలని కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రి కి ఫ్రిడ్జ్ బహుకరణ




చేవెళ్ల,జులై 22, (ప్రజా పాలన): చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి కేసారం వాస్తవ్యులు కాసుల సువాసు, సామాజికవేత పి. రామకృష్ణ ఆధ్వర్యంలో వైద్యులకు ఫ్రిడ్జ్ అందజేశారు. ఈ సందర్భంగా సువాసు మాట్లాడుతూ... ఆసుపత్రిలో లేబర్ రూమ్ కు సంబంధించి అవసరమైన మెడిసిన్స్ ఉంచడానికి ఫ్రిడ్జ్ అవసరమని తెలుసుకొని 20వేల రూపాయలకు పైగా విలువైన ఫ్రిజ్ ను అందించమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి తనకు తోచినతగా సహాయం చేయడం తృప్తి ఇచ్చిందని తెలిపారు. అనంతరం సువాసు ని ఆస్పత్రి సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్ చారి, వైద్యులు సోమశేఖర్ గౌడ్, లక్ష్మీకాంత్ రెడ్డి, శ్రీధర్ బాబు, ఆస్పత్రి సిబ్బంది సుజనకుమారి, ప్రతాప్ రెడ్డి, గంగి శివశంకర్ (లడ్డు) శ్రీధర్ దేవేందర్‌లు ఉన్నారు.

## నెలవారి సమీక్ష సమావేశంలో "రాష్ట్ర డిజిపి వీడియో కాన్ఫరెన్స్": జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్




ఆసిఫాబాద్ జిల్లా జూలై 22 (ప్రజాపాలన,ప్రతినిధి) : నెలవారి సమీక్షా సమావేశంలో రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్ శనివారం వీడియో కాన్ఫరెన్స్ లో శాంతి బాధ్యతల గురించి అడిగి తెలుసుకున్నారు.ఆసిఫాబాద్ జిల్లా నుండి జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి అంజనీ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు భద్రత విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని పోలీస్ అధికారులకు తెలిపారు. నిషేధిత మత్తు పదార్థాల విషయంలో ప్రత్యేక దృష్టి కనబరిచారని అన్నారు పోలీస్ సిబ్బంది ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని, స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరించాలని, సాధ్యమైనంత వరకుపరిష్కరించే దిశగా కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రజలకు నిత్యం అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి, ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు, ఏ విధంగా నేరాలకు పాల్పడుతున్నారో వివరిస్తూ ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. మహిళలు, చిన్నపిల్లలపై, అఘాయిత్యానికి పాల్పడే వారికి చట్టపరంగా శిక్షలు పడేలా చర్యలు చేపట్టాలన్నారు. వర్షాకాలమును దృష్టిలో ఉంచుకొని పోలీస్ అధికారులు, సిబ్బంది, అప్రమత్తంగా ఉండాలని, నది తీర ప్రాంతాలలో పలు జాగ్రత్తలు వహించేలా ప్రజలకు సూచనలు ఇవ్వాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) అచ్చేశ్వర్ రావు, డీఎస్పీలు శ్రీనివాస్, కరుణాకర్, ఎస్.బి ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు ,సైబర్ క్రైమ్ పై విద్యార్థులు అవగాహన కలిగిస్తున్నట్రైన్ ఐపిఎస్ అధికారి అవినాష్ కుమార్



మధిర జూలై 22 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోని జిలుగుమాడు నందుగల వుంన్న మైనార్టీ కాలేజీలో విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, సైబర్ క్రైమ్స్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ లాంటి ప్రచారం మాధ్యమాలలో ఫేక్ వార్తలపై అవగాహన, సైబర్ క్రైమ్ లో భాగంగా నేరగాళ్లు ఓటిపిలను అడిగితే ఎవరికి తెలియజేయవద్దని ట్రైన్ అయిపోయింది అవినాష్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లూ కోర్టు సిబ్బంది, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# జాతీయ రోజ్ గార్ మేళానుద్దేశించి ప్రసంగించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

**వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో కొత్తగా ఎంపికైన వారికి 70,000కు పైగా నియామక పత్రాల పంపిణీ**

**"ప్రభుత్వం రిక్రూట్ చేసుకోవడానికి ఇంతకంటే మంచి సమయం మరొకటి ఉండదు "**

**"మీ నుండి ఒక చిన్న ప్రయత్నం మరొకరి జీవితంలో పెద్ద మార్పును సృష్టించగలదు"**

**"ఈనాడు బ్యాంకింగ్ రంగం బలంగా ఉన్న దేశాలలో భారత్ కూడా ఒకటి"**

**"నష్టాలకు, ఎన్ పి ఎ లకు పేరొందిన బ్యాంకులు ఇప్పుడు తమ రికార్డు లాభాల పై మాట్లాడుతున్నాయి"**

**"బ్యాంకింగ్ రంగ ప్రజలు నన్ను గాని, నా దార్శనికత ను గానీ ఎప్పుడూ నిరాశపరచలేదు"**




ఢిల్లీ: సమిష్టి కృషితో భారత్ నుంచి పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించవచ్చు ఇందులో దేశంలోని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పాత్ర ఎంతో ఉంది"ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాతీయ రోజ్ గార్ మేళాను ఉద్దేశించి ప్రసంగించారు. వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థలలో కొత్తగా ఎంపికైన వారికి 70,000 కి పైగా నియామక పత్రాలను (అపాయింట్మెంట్ లెటర్స్) ను పంపిణీ చేశారు.రెవెన్యూ, ఫైనాన్షియల్ సర్వీసెస్, తపాలా శాఖ, పాఠశాల విద్య, ఉన్నత విద్య, రక్షణ, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, జలవనరులు, పర్సనల్ అండ్ ట్రైనింగ్, హోం మంత్రిత్వ శాఖ సహా వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలలో వివిధ ఉద్యోగాలకు దేశమంతటి నుంచి వీరు ఎంపికయ్యారు.ప్రధాని ప్రసంగం సందర్భంగా దేశవ్యాప్తంగా 44 ప్రాంతాలు మేళాతో అనుసంధానమయ్యాయి. ప్రధాన మంత్రి మేళానుద్దేశించి ప్రసంగిస్తూ, కొత్తగా ఉద్యోగాలలో చేరబోతున్న యువతకు మాత్రమే నేడు చిరస్మరణీయ రోజు కాదని, 1947లో తొలిసారిగా ప్రస్తుత రూపం లో తిరంగా ను రాజ్యాంగ సభ ఆమోదించిన రోజు కావడంతో ఇది దేశానికి కూడా చారిత్రాత్మకమైన రోజు అని ప్రధాన మంత్రి అన్నారు. ఈ ముఖ్యమైన రోజున కొత్తగా నియమితులైన వారికి ప్రభుత్వ సర్వీసులకు అపాయింట్ మెంట్ లెటర్ అందుకోవడం ఎంతో స్ఫూర్తిదాయకమని, వారంతా దేశం పేరును ముందుకు తీసుకెళ్లాలని ప్రధానమంత్రి పిలుపు ఇచ్చారు. భారతదేశం ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ జరుపుకుంటున్న సమయంలో వికసిత భారత్ లక్ష్యానికి దోహదపడే అవకాశం కొత్తగా నియమితులైన వారికి వారి శ్రమ, అంకితభావం ఫలితంగానే లభించిందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా రిక్రూట్ అయిన వారికి, చేసుకున్న వారికి, వారి కుటుంబ సభ్యులకు ప్రధాన మంత్రి అభినందనలు తెలిపారు.ఆజాదీ కా అమృత్ కాల్ లో భారతదేశాన్ని 'వికసిత్ భారత్'గా మార్చాలని ప్రతి పౌరుడు సంకల్పం తీసుకున్నారని ప్రధాని అన్నారు. రాబోయే 25 సంవత్సరాలు కొత్త ఉద్యోగులకు, దేశానికి చాలా కీలకమని ఆయన నొక్కిచెప్పారు, ఎందుకంటే ఇటీవలి సంవత్సరాలలో ప్రపంచ దేశాలకు భారతదేశం పట్ల పెరిగిన విశ్వాసం, ప్రాముఖ్యత, ఆకర్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.ప్రపంచంలో 10వ స్థానం నుంచి 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతోందని ఆయన పేర్కొన్నారు. చాలా మంది ఆర్థిక నిపుణులు చెబుతున్నట్లుగా భారత్ ప్రపంచంలోని టాప్ త్రీ ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా మారబోతోందని ఆయన పునరుద్ఘాటించారు. ప్రపంచంలో టాప్ త్రీ ఆర్థిక వ్యవస్థ గా ఎదగడం భారత్ కు ఒక గొప్ప విజయం అవుతుందని ప్రధాన మంత్రి అన్నారు. ఇది అన్ని రంగాల్లోనూ ఉపాధి అవకాశాలను పెంచుతుందని, సామాన్య ప్రజల ఆదాయాన్ని కూడా పెంచుతుందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. అమృత్ కాల్ లో దేశానికి సేవ చేసే సువర్ణావకాశం కొత్త అధికారులకు లభించిందని, ప్రభుత్వం రిక్రూట్ చేసుకోవడానికి ఇంతకంటే మంచి సమయం మరొకటి ఉండదని ఆయన వ్యాఖ్యానించారు. దేశ ప్రజలకు సేవ చేయడం, వారి సమస్యలను పరిష్కరించి జీవన సౌలభ్యాన్ని పెంపొందించడం, వికసిత భారత్ లక్ష్యాలకు అనుగుణంగా తమను తాము అనుసంధానం చేసుకోవడం వారి ప్రాధాన్యాంశాలుగా ఉండాలని ఆయన సూచించారు. "మీ నుండి ఒక చిన్న ప్రయత్నం మరొకరి జీవితంలో ఒక పెద్ద మార్పును సృష్టించగలదు", అని ప్రధాన మంత్రి పునరుద్ఘాటించారు, ఎందుకంటే ప్రజలు దేవుని రూపమని, వారికి సేవ చేయడం దేవుని సేవతో సమానమని అన్నారు. నూతన ఉద్యోగులు ఇతరులకు సేవ చేయాలనే నమ్మకంతో పనిచేయాలని, తద్వారా గొప్ప సంతృప్తిని పొందాలని ఆయన ఉద్ఘాటించారు.నేటి కార్యక్రమంలో నియామక పత్రాలు అందుకున్నవారిలో ఎక్కువ మంది ఉన్న బ్యాంకింగ్ రంగం గురించి ప్రస్తావిస్తూ, ఆర్థిక వ్యవస్థ విస్తరణలో బ్యాంకింగ్ రంగం పాత్రను ప్రధాన మంత్రి నొక్కిచెప్పారు. "నేడు, బ్యాంకింగ్ రంగం బలంగా ఉన్నట్టు పరిగణించబడుతున్న దేశాలలో భారతదేశం ఒకటి" అని శ్రీ మోదీ గత తొమ్మిదేళ్ల ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. గతంలో రాజకీయ స్వార్థం ఈ రంగంపై చూపిన దుష్ప్రభావాన్ని వివరించారు. గతంలో శక్తివంతుల ఫోన్ కాల్స్ ద్వారా రుణాలు మంజూరు చేసిన 'ఫోన్ బ్యాంకింగ్'ను ఆయన ప్రస్తావించారు. ఈ రుణాలు తిరిగి చెల్లించ బడలేదని తెలిపారు. ఈ కుంభకోణాలు దేశంలోని బ్యాంకింగ్ రంగం వెన్నుముకను విరిచాయని ఆయన అన్నారు. 2014 తర్వాత పరిస్థితిని చక్కదిద్దేందుకు తీసుకున్న చర్యలను వివరించారు.ప్రభుత్వ బ్యాంకుల నిర్వహణను బలోపేతం చేయడం, ప్రొఫెషనలిజానికి ప్రాధాన్యం ఇవ్వడం, చిన్న బ్యాంకులను పెద్ద బ్యాంకులుగా విలీనం చేయడం వంటి అంశాలను ప్రస్తావించారు. ఐదు లక్షల వరకు డిపాజిట్లకు ఇన్సూరెన్స్ చేయడం ద్వారా 99 శాతానికి పైగా డిపాజిట్లు సురక్షితంగా మారాయని, ఇది బ్యాంకింగ్ వ్యవస్థపై నమ్మకాన్ని పునరుద్ధరించిందని శ్రీ మోదీ అన్నారు. దివాలా కోడ్ వంటి చర్యల ద్వారా బ్యాంకులను నష్టాల నుంచి కాపాడినట్టు చెప్పారు. అంతేకాకుండా, ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టిన వారి ఆస్తులను జప్తు చేయడం ద్వారా వారిపై పట్టు బిగించినట్టు పేర్కొన్నారు. గతం లో నష్టాలకు, ఎన్ పి ఎ లకు పేరొందిన బ్యాంకులు ఇప్పుడు తమ రికార్డు లాభాల పై చర్చించుకుంటున్నాయని తెలిపారు. బ్యాంకింగ్ రంగంలోని ఉద్యోగుల కృషి గర్వకారణమని ప్రధాని అన్నారు. బ్యాంకింగ్ రంగంలో పని చేస్తున్నవారు తనను, తన దార్శనికతను ఎన్నడూ నిరాశపరచలేదని అన్నారు. 50 కోట్ల జన్ ధన్ ఖాతాలను తెరవడం ద్వారా జన్ ధన్ ఖాతా పథకాన్ని విజయవంతం చేయడంలో బ్యాంకింగ్ రంగం చేస్తున్న కృషిని ప్రధాన మంత్రి ప్రశంసించారు. మహమ్మారి సమయంలో కోట్లాది మంది మహిళల ఖాతాల్లోకి డబ్బు బదిలీ చేయడంలో ఇది చాలా సహాయ పడిందని అన్నారు.ఎమ్ ఎస్ ఎమ్ ఇ రంగం అభ్యున్నతికి చేస్తున్న ప్రయత్నాల గురించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, ఔత్సాహిక యువత కు పూచీకత్తు లేని రుణాలను అందించిన ముద్ర యోజన గురించి ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ పథకాన్ని విజయవంతం చేసిన బ్యాంకింగ్ రంగాన్ని ఆయన అభినందించారు. అదేవిధంగా ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణ మొత్తాన్ని రెట్టింపు చేసిన సందర్భం లోనూ, చిన్న పరిశ్రమలకు రక్షణ కల్పిస్తూ 1.5 కోట్ల ఉద్యోగాలను కాపాడేందుకు ఎంఎస్ఎంఇ రంగానికి రుణాలు అందించిన సందర్భం లోనూ బ్యాంకింగ్ రంగం ఎంతో సహకారం అందించిందని ఆయన అన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధిని విజయవంతం చేసినందుకు కూడా బ్యాంకు ఉద్యోగులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. స్వనిధి పథకం కింద 50 లక్షల మందికి పైగా వీధి వ్యాపారులకు సహాయం చేశారు. "బ్యాంకింగ్ ను పేదల సాధికారత సాధనంగా మార్చడానికి మీరు 'నియామక పత్రం' తో పాటు సంకల్ప్ పత్ర (రిజల్యూషన్ లెటర్) కూడా 'తీసుకుంటారని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను" అని ప్రధానమంత్రి అన్నారు.గడచిన ఐదేళ్లలో 13 కోట్ల మంది భారతీయులను దారిద్ర్య రేఖకు ఎగువకు తీసుకువచ్చినట్లు ఇటీవలి నీతి అయోగ్ నివేదిక గుర్తించిందని ప్రధాని చెప్పారు. ఇందులో ప్రభుత్వోద్యోగుల కృషిని గుర్తించి పక్కా ఇళ్లు, మరుగుదొడ్లు, విద్యుత్ కనెక్షన్ల పథకాలను ప్రస్తావించారు. "ఈ పథకాలు పేదలకు చేరడంతో వారిలో మనోధైర్యం కూడా పెరిగింది. భారతదేశం నుండి పేదరికాన్ని నిర్మూలించడానికి మనమందరం కలిసి ప్రయత్నాలను పెంచితే, భారతదేశం నుండి పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించవచ్చనే వాస్తవానికి ఈ విజయం చిహ్నం. ఖచ్చితంగా, దేశంలోని ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఇందులో పెద్ద పాత్ర ఉంది" అని ప్రధాన మంత్రి తన పేర్కొన్నారు. దేశంలో పేదరికం తగ్గుముఖం పట్టిన మరో కోణాన్ని ప్రధాన మంత్రి ప్రస్తావించారు. ఇది కొత్త మధ్యతరగతి విస్తరణ, ఇది కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తోంది. పెరుగుతున్న డిమాండ్, కొత్త మధ్యతరగతి ఆకాంక్షలు తయారీ రంగాన్ని నడిపిస్తున్నాయి. భారత కర్మాగారాలు, పరిశ్రమల్లో ఉత్పత్తిని పెంచడం వల్ల ఎక్కువ ప్రయోజనం పొందేది దేశ యువతేనని ఆయన పేర్కొన్నారు. మొబైల్ ఫోన్ ఎగుమతులు, 2023 మొదటి ఆరు నెలల్లో విక్రయించిన కార్ల సంఖ్య, ఎలక్ట్రిక్ వాహనాల రికార్డు అమ్మకాలు ఇలా భారతదేశం ప్రతిరోజూ కొత్త రికార్డులను సృష్టిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి కార్యకలాపాలన్నీ దేశంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంచుతున్నాయని అన్నారు."యావత్ ప్రపంచం భారతదేశ ప్రతిభపై ఒక కన్నేసి ఉంచుతోంది" అని ప్రధాన మంత్రి అన్నారు, ప్రపంచంలోని అనేక అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలలో అధిక సగటు వయస్సు కారణంగా శ్రామిక జనాభా క్షీణిస్తున్న సమస్యను ఆయన ప్రస్తావించారు. అందువల్ల ఇది భారతదేశ యువత కష్టపడి తమ నైపుణ్యాలను, సామర్థ్యాలను పెంపొందించుకోవాల్సిన సమయమని ప్రధాన మంత్రి అన్నారు. భారత దేశంలో ఐటీ నిపుణులు , డాక్టర్లు, నర్సులకు ఉన్న గొప్ప డిమాండ్ ను ప్రధానమంత్రి ప్రస్తావిస్తూ, భారత టాలెంట్ కు ఉన్న గౌరవం ప్రతి దేశంలోనూ, ప్రతి రంగంలోనూ నిరంతరం పెరుగుతోందని అన్నారు. గత తొమ్మిదేళ్లలో ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించిందని, పీఎం కౌశల్ వికాస్ యోజన కింద 1.5 కోట్ల మంది యువతకు శిక్షణ ఇచ్చామని ప్రధాని వివరించారు. 30 స్కిల్ ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లను ఏర్పాటు చేయడం ద్వారా యువతను అంతర్జాతీయ అవకాశాలకు సిద్ధం చేయవచ్చని ఆయన పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా కొత్త మెడికల్ కాలేజీలు, ఐటీఐలు, ఐఐటీలు, టెక్నికల్ ఇన్ స్టిట్యూట్ ల నిర్మాణం గురించి ప్రస్తావిస్తూ, 2014 వరకు మన దేశంలో కేవలం 380 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉన్నాయని, గత తొమ్మిదేళ్లలో ఈ సంఖ్య 700కు పైగా పెరిగిందని తెలిపారు. నర్సింగ్ కాలేజీల సంఖ్య గణనీయంగా పెరిగిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. "ప్రపంచ డిమాండ్ ను తీర్చే నైపుణ్యాలు భారతదేశ యువతకు లక్షలాది కొత్త అవకాశాలను సృష్టించబోతున్నాయి" అని శ్రీ మోదీ అన్నారు.ప్రధాన మంత్రి తన ప్రసంగాన్ని ముగిస్తూ, ఉద్యోగాలకు నియమితులైన వారందరూ చాలా సానుకూల వాతావరణంలో ప్రభుత్వ సర్వీసులో చేరుతున్నారని, ఈ సానుకూల ఆలోచనను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఇప్పుడు వారి భుజస్కంధాలపై ఉందని అన్నారు. అభ్యసన, స్వీయ అభివృద్ధి ప్రక్రియను కొనసాగించాలని, ప్రభుత్వం రూపొందించిన ఆన్ లైన్ లెర్నింగ్ ప్లాట్ ఫామ్ ఐ జి ఒ టి కర్మయోగిని సద్వినియోగం చేసుకోవాలని ప్రధాన మంత్రి కోరారు.నేపథ్యం ఉపాధి కల్పనకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలన్న ప్రధాని నిబద్ధతను నెరవేర్చే దిశగా రోజ్ గార్ మేళా ఒక ముందడుగు. ఉపాధి కల్పనను పెంపొందించడంలో, జాతీయాభివృద్ధిలో యువత సాధికారత, భాగస్వామ్యం కోసం అర్థవంతమైన అవకాశాలను కల్పించడంలో రోజ్ గార్ మేళా ఉత్ప్రేరకంగా పనిచేస్తుందని భావిస్తున్నారు.కొత్తగా నియమితులైన వారికి ఐ జి ఒ టి కర్మయోగి పోర్టల్ లోని ఆన్ లైన్ మాడ్యూల్ కర్మయోగి ప్రారంభ్ ద్వారా శిక్షణ పొందే అవకాశం లభిస్తుంది, ఇక్కడ 400కు పైగా ఇ-లెర్నింగ్ కోర్సులను 'ఎక్కడైనా ఏదైనా పరికరం' లెర్నింగ్ ఫార్మాట్ కోసం అందుబాటులో ఉంచారు.

## ఇది నీటి కాలువ కాదు! ఇది కూడా రోడ్డె



శంకరపట్నం జూలై 22 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం కేశవపట్నం మెయిన్ రోడ్డు నుంచి ఎస్సీ బీసీ కాలనీ మీదుగా గ్రామంలోనికి వెళ్లే దారి కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షానికి రోడ్డంతా చిత్తడిగా మారి చిన్నపాటి నీటి కాలువను తలపిస్తుంది. ఒకప్పుడు గ్రామంలోకి వెళ్లడానికి ఎక్కువగా ఉపయోగించిన ఈ దారిని పాలకవర్గం పట్టించుకోకపోవడంతో అధ్వానంగా మారి బాటసారులకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందని, ఇప్పటికైనా పాలకవర్గం స్పందించి సీసీ రోడ్డు వేయాలని కోరుతున్నారు.

# తలదించుకున్న సభ్య సమాజం

## స్త్రీ జాతి తల దించుకుంది

## మణిపూర్ లో స్త్రీలను వివస్త్ర చేసి నగ్నంగా ఊరేగింపా ?

## గత మూడు నెలలుగా మణిపూర్ అట్టుడుకుతున్నా చూసి చూడనట్టుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

## మణిపూర్ అల్లర్లను పెంచి పోషిస్తున్న మతతత్వ పార్టీ...

## స్త్రీ జాతికి జరిగిన అవమానంను నిరసిస్తూ..

## చేవెళ్ల, బీజాపూర్ జాతీయ రహదారిపై ధర్నా..

## ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

## దోషులను వెంటనే బహిరంగంగా ఉరి తీయాలి

## జాతీయ మహిళా సమాఖ్య, మండల అధ్యక్షురాలు వద్ద మంజుల డిమాండ్







చేవెళ్ల జూలై 2( ప్రజా పాలన) :మణిపూర్ రాష్ట్రంలో స్త్రీలను వివస్త్ర చేసి నగ్నంగా ఊరేగించడం యావత్ భారత దేశ సభ్య సమాజం తలదించుకునే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ఈ సంఘటన ఎంతో కలచివేసిందని జాతీయ మహిళా సమైక్య సంఘం చేవెళ్ల మండల అధ్యక్షురాలు వద్ద మంజుల ఆవేదన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలో మణిపూర్ స్త్రీలకు జరిగిన అవమానం నిరసిస్తూ హైదరాబాదు బీజాపూర్ జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించి ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను జాతీయ మహిళా సమైక్య సంఘం ఆధ్వర్యంలో దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో గత రెండు నెలలుగా రాష్ట్ర మొత్తం రెండు జాతుల మధ్య అటుడుకు తుంటే కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తున్నా యని వండిపడ్డారు.. కామాంధులు స్త్రీలను నగ్నంగా ఊరేగిస్తుంటే, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏ విధంగా పనిచేస్తున్నాయో యావత్ భారతదేశ ప్రజలు గమనిస్తున్నారని,అన్నారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల పైన దళితులపైన మైనారిటీల పైన దాడులు పెరిగాయని పొద్దున లేస్తే భారత్ మాతాకీ జై అనే మతోన్మాదులు ఈరోజు భారత మాతను నడి రోడ్డులో .వివస్త్రను చేసి భారతమాతను అవమానపరిచేలా చేశారు దేశం సరిహద్దుల్లో ఎండనక వాననక మంచు కొండల్లో కాపలా కాసే ఆర్మీ జవాన్ భార్యకు కూడా రక్షణ లేదంటే ఈ దేశం ఎటు పోతుంది ఒక్కసారి ఆలోచన చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో మణిపూర్ ఘటనకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తుంటే నరేంద్ర మోడీ మాత్రం నోరు మెదపడం లేదు బిబేటి పడావో బేటి బచావోలి లిఅచ్చే దిన్ ఆగయ్‌లి అంటే ఇదేనా అంటే ఇదేనా అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు ఈ సంఘటనకు పాల్పడ్డ నిందితులను బహిరంగంగా ఉరి తీయాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య నాయకురాలు విజయమ్మ స్వరూప జయమ్మ సుగుణమ్మ లలిత అనసూయ లక్ష్మి వినోద యాదమ్మ సంపూర్ణ భారతి సిపిఐ జిల్లా కార్యదర్శి సభ్యులు కే రామస్వామి ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏం ప్రబలింగం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్ ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వద్ద సత్యనారాయణ మండల పార్టీ కార్యదర్శి ఏం సత్తిరెడ్డి సహాయ కార్యదర్శి ఎం డి మక్బుల్ మొయినాబాద్ మండల కార్యదర్శి కె శ్రీనివాస్ బి కే యం యు జిల్లా అధ్యక్షుడు అంజయ్య మండల కార్యదర్శి మల్లేష్ గీత పని వాళ్ళ సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్ ఏఐటియుసి మండల అధ్యక్షుడు శివ అంజిరెడ్డి శ్రీను జలీల్ నరేష్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

## శాంతి నిలయంలో లియాన్ జాషువా పుట్టినరోజు వేడుకలు




బోనకల్ జూలై 22 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని గోవిందాపురం (ఏ) గ్రామానికి చెందిన రొళ్ళకంటి ప్రసాద్ అనూష దంపతులు కూమారుడు లీయాన్ జాషువా పుట్టిన రోజు సందర్భంగా శనివారం మండల కేంద్రము లో శాంతి నిలయం ఆశ్రమం లో అనాధ పిల్లలు మధ్య లో కుటుంబ సభ్యులు తో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనాధ పిల్లలు కు జన్మదిన వేడుకల సందర్భంగా శాంతి నిలయం నిర్వాహకురాలు సిస్టర్ అల్పి, ఆశ్రమ సిబ్బంది, రొళ్ళకంటి ప్రసాదు అనూష అమ్మమ్మ రొళ్ళకంటి సామ్రాజ్యం వారి కుటుంబ సభ్యులు తో కలిసి అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు , శాంతి నిలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జానకిపురం గ్రామంలో విజయవంతమైన సి ఎస్ సి హెల్త్ క్యాంప్



బోనకల్, జూలై 22 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని జానకిపురం గ్రామపంచాయతీ కార్యాలయం నందు శనివారం సిఐటియు, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన "కామన్ సర్వీస్ సెంటర్" వారి హెల్త్ క్యాంప్ విజయవంతంగా కొనసాగింది. గత ఐదు రోజుల నుండి బోనకల్ మండలంలో లేబర్ డిపార్ట్మెంట్ ఇచ్చిన గుర్తింపు కార్డు ఉండి, 18 నుండి 60 సంవత్సరాల లోపు వారికి 50 రకాల వ్యాధులకు సంబంధించి సిఎస్సి హెల్త్ క్యాంప్ ఖమ్మం వారు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ముందుగా బోనకల్ మండల కేంద్రంలో, పెద్ద బీరవెల్లి గ్రామంలో, శనివారం జానకిపురం, నారాయణపురం,చిన్న బీరవెల్లి గ్రామాలకు సంబంధించిన లేబర్ కార్డు హెూల్డర్స్ కి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ క్యాంప్ ఇంచార్జ్ జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ 50 రకాల వ్యాధులకు సంబంధించిన వైద్య పరీక్షలు లేబర్ కార్డు ఉన్న వారికి ఉచితంగా పరీక్షలు చేస్తున్నామని,ఈ వైద్య పరీక్షలు ప్రవేట్ ల్యాబ్స్లోచేయించుకోవాలంటే దాదాపు పదివేల దాకా ఖర్చు అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిలక వెంకటేశ్వర్లు,ఉప సర్పంచ్ మదర్ సాహెబ్, సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు, కే. కోటేశ్వరరావు,ఏసోబు, ఉప్పర శ్రీను,టిఆర్ఎస్ నాయకులు చంద్రం, డాక్టర్ సాయి కిరణ్ పాల్గొన్నారు.

## సామాజిక సేవకు గౌరవ డాక్టరేట్ ప్రదానంకోనా నరసింహారావు




మధిర రూరల్ జూలై 22 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సామాజిక సేవ గౌరవ డాక్టరేట్ అంతర్జాతీయ శాంతి విశ్వవిద్యాలయం పాండిచ్చేరిలోడాక్టరేట్ ను కోనా నరసింహారావు కోనా సత్యనారాయణ గుప్త ఫౌండేషన్ చైర్మన్, ఖమ్మం జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు, హ్యూమన్ రైట్స్ పీపుల్స్ ప్రొటెక్షన్ కమిటీ నేషనల్ వైస్ చైర్మన్ గా ఉంటూ సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తూ గుర్తింపు పొందారు. అంతేకాకుండా వివిధ సేవా కార్యక్రమాలను చేస్తూ, పట్టణంలో అన్నదాన కార్యక్రమాలు, నిర్వహిస్తూ గుర్తింపు పొందారు. వీరు చేస్తున్న సేవలను గుర్తించిన ఫలితంగా గ్లోబల్ అక్రిడిటేషన్ కౌన్సిల్ గ్రేమనీ గుర్తింపు పొందిన అంతర్జాతీయ శాంతి విశ్వవిద్యాలయం స్టట్‌గార్ట్ జర్మనీనిర్వాహకులు ఫౌండర్ చైర్మన్ డీన్ గౌరవ డాక్టరేట్ ను అందజేశారు. ఈ అవార్డుని శనివారం పాండిచ్చేరిలో వివిధ దేశాల నుంచి వచ్చిన గౌరవ సభ్యులతో సమక్షంలో డాక్టరేట్ ప్రధానం చేశారు.అవార్డు గ్రహీత మాట్లాడుతూ... తనకు గౌరవ డాక్టర్ రావడం చాలా సంతోషం ఇచ్చిందని, మరిన్ని సేవా కార్యక్రమంలో నిర్వహిస్తానని తెలిపారు. తనకు గౌరవ డాక్టరేట్ రావడానికి సహకరించిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. నా సేవలను మరింతగా విస్తరింప చేస్తానని తెలిపారు.

## శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అన్నదానం



మధిర జూలై 22 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శనివారం నాడు స్థానిక వర్తక సంఘం లో వేంచేసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ప్రతి శనివారం అ న్న గోవిందం జరుగును. ఈరోజు అన్నదానం దాతలు శ్రీమాన్ నలజాల వెంకటకృష్ణ రావు ధర్మపత్ని వీర వెంకటలక్ష్మి, కీర్తిశేషులు ముదుంబసంపత్కుమారాచార్యులు,శ్రీమాన్ దాచేపల్లి రాము ధర్మపత్ని నాగమణి,శ్రీమాన్ బవిరిసెట్టీ రవికుమార్ ధర్మపత్ని లక్ష్మి అలేఖ్య వారిఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు ప్రారంభించారు ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అన్నదానం చేయటం అన్నం పరబ్రహ్మ స్వరూపిణి అన్నదానం చేయటం ఆ వెంకటేశ్వర స్వామి దీవెనలు అందరికీ ఉండాలన వారు తెలిపారుఈ కార్యక్రమంలో కపిలవాయి జగన్మోహన్రావు, వెచ్చ శ్రీనివాసరావు, వేముల ఆంజనేయులు, తదితరులు మరియు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

## మానవ హక్కుల పై అవగాహన సదస్సు



ఏర్రుపాలెం జూలై 22 ప్రజాపాలన ప్రతినిధి: ఎర్రుపాలెం మండలంలో వెలుగు సమైక్య కార్యాలయం నందు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ మధిర డివిజన్ అధ్యక్షులు కోట వెంకట్ ఆధ్వర్యంలో మానవ హక్కుల అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్, ఫౌండర్ బొడ్డపాటి దాసు. ఖమ్మం జిల్లా అధ్యక్షులు రుక్మిణి, ఎం. యశోద, మంచు కిరణ్, పార్వతి, ఎస్తేరి, రామకృష్ణ , కుంచం కృష్ణారావు, తదితరులు పాల్గొని మానవ హక్కులు, వినియోగదారుల హక్కుల, సమాచార హక్కుల, పరిరక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఏర్రుపాలెం ఏపిఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే చట్టాలపై అవగాహన కల్పించిన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొన్నారు

## శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం అన్నదానం



మధిర జూలై 22 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శనివారం నాడు బంజారా కాలనీ శ్రీ లక్ష్మి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో దాతలు సహకారంతో అన్నదానం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు ఈరోజు అన్నదానం దాతలు కటికల శివారెడ్డి ధర్మపత్ని సుమతి చల్ల సత్యనారాయణ ధర్మపత్ని వెంకట కళావతి ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని దేవాలయ అధ్యక్షులు గొండేల ముత్తయ్య ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి శనివారం దాతలు సహకారంతో అన్నదాన కార్యక్రమం జరుగుతుందని అన్నం పరబ్రహ్మ స్వరూపిణి అన్నదానం చేయటం ఆ వెంకటేశ్వర స్వామి దీవెనలు అందరికీ ఉండాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కటకం నరసింహారావు గంగవరపు వీరారెడ్డి ఆవుల శ్రీనివాసరావు బోనాల నాగేశ్వరరావు కోనేటి శ్రీనివాసరావు తాళ్లూరి కృష్ణ సూరి భక్తులు మరియు పాల్గొన్నారు

## మానవ మృగాలను కఠినంగా శిక్షించాలి ఎక్స్ ఎంపీపీ వార్డ్ కౌన్సిలర్ ఎర్రగుంట్ల లక్ష్మి రమేష్



మధిర జులై 22 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోగత 79 రోజులుగా మణిపూర్ రాష్ట్రం రావణ కష్టం మారింది రగులుతుంది. శాంతియుత వాతావరణం లేక జాతుల మధ్య ఘర్షణ చివరకు మహిళల అత్యాచారానికి, సామూహిక లైంగిక దాడికి గురవుతున్న దృశ్యాలు ఈటీవీలో వైరల్ అయిన విషయం తెలిసింది. మణిపూర్ లో శాంతిని పునరుద్ధించాలని, మానవత్వం మరిచిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎక్స్ ఎం.పీ.పీ, మధిర మున్సిపాలిటీ 21వ వార్డ్ కౌన్సిలర్ ఎర్రగుంట లక్ష్మీ రమేష్ తీవ్రంగా ఖండించారు.

జై భీమ్



AMBEDKAR RAJANEETHI MOVEMENT INDIA

అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజం తీసుకురావాలని సమర్ధిస్తూ..

కులాంతర వివాహం చేసుకున్న వారి పిల్లలకు సమత కులం నామకరణం చేసే విధానాన్ని సమర్ధిస్తుంది

శివ భాగ్య రావు బహుజన్,IRS-vrs
నేషనల్ కన్వీనర్

పూలే అంబేడ్కర్ రాజ్యాధికారం సమితి

జై పూలే జై భీమ్ జై బహుజన్ జై భారత్

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 23, జులై 2023

## దుంకుతున్న చేపలు

రాష్ట్రంలో నదులు, చెరువులు, కాలువలు నిండుకుండలా కనబడుతున్నాయి. కాకతీయులు, రెడ్డిరాజులు తవ్వించిన చెరువులు, మధ్యతరహా రిజర్వాయర్ల ఆసరాతో తెలంగాణ రాష్ట్రంలో మత్స్య పరిశ్రమ దినదినాభివృద్ధి చెందుతున్నది. దీంతో మత్స్యకారుల్లో ఆనందం వెల్లివిరుస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఏటా 11 లక్షల టన్నుల చేపల ఉత్పత్తితో రూ.5 వేల కోట్ల ఆదాయాన్ని ఆర్జించే కీలక ఆదాయ వనరుగా మత్స్య పరిశ్రమను తీర్చిదిద్దింది. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నది. రాష్ట్రంలో మత్స్య సంపద అభివృద్ధికి అద్భుత అవకాశాలున్నాయని గ్రహించారు సీఎం కేసీఆర్. దానికి తగినట్టుగా మత్స్యకార కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా, ఫిషరీస్ కార్పొరేషన్ ద్వారా చేపపిల్లల పెంపకం, అమ్మకాలు జరిపి నిర్వహణ ఖర్చు పోగా మిగిలిన ఆదాయాన్ని మత్స్యకారులకే అందజేస్తున్నారు. దేశీయంగా ఆహారభద్రతలో మత్స్యపరిశ్రమ కీలక పాత్ర పోషిస్తూ, ప్రపంచ చేపల ఉత్పత్తిలో భారత్ వాటా 7.6 శాతంగా ఉన్నది. ప్రపంచ మత్స్య ఉత్పత్తిలో భారత్ రెం డో స్థానంలో ఉన్నది. ప్రపంచంలోనే ఇండియా నాలుగో అతిపెద్ద చేపల ఎగుమతిదారుగా ఉన్నది. భారత్‌లో దాదాపు మూడు కోట్ల మంది మత్స్యపరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారు. చేపలకు గిట్టుబాటు ధరలు లభించకపోవడం, ప్రకృతి విపత్తుల వంటి సమస్యలు మత్స్యకారులకు శాపంగా మారాయి. తెలంగాణ రాష్ట్రం మత్స్య కార్మిక సొసైటీలో సభ్యులుగా ఉన్నవారికి ప్రాధాన్యం ఇస్తూ, ఎటువంటి వివాదాలకు తావులేకుండా పటిష్ఠమైన ప్రణాళికతో, పకడ్బందీగా మత్స్య పరిశ్రమను అభివృద్ధి చేస్తున్నది. ఇందుకోసం సీనియర్ అధికారులు, బ్యూరోక్రాట్‌లు, ఆర్థిక శాస్త్రవేత్తలతో చర్చలు జరిపి, సాధ్యాసాధ్యాలు ఆలోచించి మనకున్న ఆర్థిక వనరులను అర్థం చేసుకొని ప్రణాళికాబద్ధంగా ముందుకువెళ్తూ అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తున్నది తెలంగాణ రాష్ట్రం. సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ఒక భాగంగా ఉన్నప్పుడు సముద్రం తీరం వెంట ఉన్నవారే మత్స్యకారులు అన్నట్టుగా ఉండేది. నాటి పాలకులు తెలంగాణపై దృష్టి సారించకపోగా ఇక్కడి మత్స్యరంగాన్ని ధ్వంసం చేశారు. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. కాళేశ్వరం ప్రాజెక్టు పుణ్యమాని భూగర్భ జలాలు పెరిగి, ఏ ఊరు చూసినా చెరువులు నిండుకుండలను తలపిస్తున్నాయి. సముద్రతీరం లేకపోయినా కాకతీయులు, రెడ్డిరాజుల కాలంలో నిర్మించిన మైనర్ ఇరిగేషన్ వ్యవస్థ గొప్ప వరంగా ఉన్నది. తద్వారా చేపల పెంపకానికి అద్భుత అవకాశాలున్నాయి. అప్పట్లో 75 వేల చెరువులుం టే అవన్నీ నాశనమై, చివరికి ఇప్పుడు 46,500 చెరువులు మిగిలాయి. దేశంలో మరే రాష్ట్రంలోనూ ఇన్ని చెరువులు లే వు. మిషన్ కాకతీయ ద్వారా ఈ చెరువులను బాగు చేయడం ద్వారా మత్స్య పరిశ్రమ అద్భుత ప్రగతిని సాధిస్తున్నది. నాలుగున్నర నుంచి ఐదున్నర వేల కోట్ల రూపాయల విలువ చేసే చేపలను తెలంగాణ రాష్ట్రం ఉత్పత్తి చేసే అవకాశం ఉన్నట్టు ఆర్థిక నిపుణులు చెప్తున్నారు. ఆ లక్ష్యాన్ని కూడా మనం అతి త్వరలోనే చేరుతామంటున్నారు. దక్షిణ తెలంగాణలోని జూరాల దగ్గర మొదలు పెడితే రామన్పాడు, శ్రీశైలం, నాగార్జునసాగర్, టెయిల్‌పాండ్, పులిచింతల, నల్గొండ జిల్లా మూసీ ప్రాజెక్టు, మహబూబ్‌నగర్ కోయిల్‌సాగర్, కొత్తగా వచ్చిన సంఘం బండ రిజర్వాయర్, ఉత్తర తెలంగాణ వైపు చూస్తే సింగూరు, నిజాంసాగర్ ప్రాజెక్టు, ఎస్సారెస్పీ, ఎల్లంపల్లి, కడెం రిజర్వాయర్, అదిలాబాద్‌లో ఉండే అన్ని ప్రాజెక్టులు, ఎల్లంపల్లి, లోయర్ మానేరు, మిడ్‌మానేర్, అప్పర్ మానేరు డ్యాంలు, వరంగల్‌లో పాకాల, గణపురం, రామప్ప, లక్నవరం, ఖమ్మంలో లంకసాగర్, వైరా, పాలేరు రిజర్వాయర్లు ఇలా మనకు చాలా ఉన్నాయి. మనకున్న వనరులను సద్వినియోగం చేసుకొని అనుకున్న లక్ష్యాలను చేరవచ్చు. చేప పిల్లలను ఉచితంగా ఇవ్వడం ద్వారా కూడా మత్స్య పరిశ్రమ అభివృద్ధి జరుగుతున్నది. మన రాష్ట్రంలో మామూలుగా వచ్చే సాధారణ చేపల దిగుబడి ఏడాదికి లక్ష టన్నుల వరకు ఉంటుంది. చేప విత్తనం వేసి పెంచడం ద్వారా మరో లక్ష టన్నుల ఉత్పత్తి అదనంగా వస్తుంది. భారత్‌లో గత పదేండ్లలో చేపల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా అంతర్గత జలాల నుంచి సమకూరుతున్న మత్స్య సంపద 55 శాతాన్ని మించింది. ఆక్వాకల్చర్ విశ్వవ్యాప్తం కావడం దీనికి ప్రధాన కారణం. చేపల్లో క్యాల్షియం, మినరల్స్, ఒమేగా త్రీ ఫ్యాటీ ఆమ్లాలు, విటమిన్లు అధికంగా ఉంటాయి. అందువల్ల ఆహారంలో వాటి వినియోగం పెరిగింది. వినియోగదారుల అభిరుచి మేరకు చేపలను వివిధ రూపాల్లో విక్రయిస్తున్నారు. మత్స్యకారుల్లో అధిక శాతం మంది నిరక్షరాస్యులే. ఒకప్పుడు మన రాష్ట్ర మత్స్యకారులు ఇక్కడ ఉపాధి లేక పక్క రాష్ట్రాలకు వలసవెళ్లి ఉపాధి పొందేవారు. దేశీయంగా చేపల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ అగ్రభాగాన నిలుస్తున్నది. పశ్చిమబెంగాల్, గుజరాత్, కేరళ, తమిళనాడు తర్వాత స్థానాల్లో నిలుస్తాయి. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం కూడా తక్కువేమీ కాదన్నట్టుగా చేపల ఉత్పత్తిలో దేశంలోనే అగ్రభాగంలో ఉన్నది. తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారుల కోసం చేపపిల్లలను ఉచితంగా పంపిణీ చేస్తున్నది. చేపల విక్రయానికి ప్రత్యేక మార్కెట్లు ఏర్పాటుచేసింది. గతంలో మత్స్యకారులు ప్రకృతి ఆటుపోట్లను తట్టుకుంటూ చేపలు పడితేనే ఆదాయం లేకుంటే వారి కుటుంబాలకు ఆర్థికంగా ఇబ్బందే. మత్స్యకార మహిళల్లో చాలామంది వీధుల్లో తిరుగుతూ చేపలను ఇండ్ల ముంగిటకు తెచ్చి విక్రయిస్తుంటారు. అందుకుగాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారికి టూ వీలర్స్ సబ్సిడీగా ఇచ్చి ఆదుకుంటున్నది. మరోవైపు వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం కులవృత్తుల వారికి రూ.లక్ష ఆర్థికసాయం అందించడానికి ముందుకువచ్చింది. తద్వా రా మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపడానికి తెలంగాణ ప్రభుత్వం పటిష్ఠమైన చర్యలు తీసుకుంటున్నది.

# దళితుల భూములు పెత్తందార్లకు కట్టబెట్టడానికే అసైన్డ్ చట్ట సవరణ

అసైన్డ్ చట్టం ప్రకారంగా తిరిగి మా భూములు మాకు కావాలని చాలా చోట్ల పేదలు తిరగబడుతున్నారు. తిరిగి భూములు స్వాధీనం చేసుకోవడానికి ఉద్యమిస్తున్నారు. అంతిమంగా కోర్టులను ఆశ్రయిస్తున్నారు. అనివార్యంగా అక్రమంగా అనుభవిస్తున్న వారు తిరిగి ఆ భూములను ఇవ్వక తప్పడం లేదు. అక్రమంగా ఆర్జిస్తున్న భూస్వాములు తిరిగి పేదలకు ఇవ్వకుండా ఉండడానికి ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చారు. ఈ ఒత్తిడికి తలొగ్గి అసైన్డ్ చట్టం పీక నొక్కడానికే రాష్ట్ర క్యాబినెట్ చట్ట సవరణకు అంగీకరించింది. ఆమె పేరు నాగలక్ష్మి. అనంతపురం జిల్లా ముకుందాపురం గ్రామం దళిత మహిళ. 1987లో ప్రభుత్వం 5 ఎకరాల భూమి ఇచ్చింది. ఆమె భర్త అదే గ్రామంలోని ఒక భూస్వామి దగ్గర పాలేరుగా పని చేసేవాడు. ఆ సందర్భంగా కొంత అప్పు చేశాడు. అప్పు తీర్చనందుకు ఆ భూమిని భూస్వామి స్వాధీనం చేసుకున్నాడు. అప్పు తీర్చారు, కాని నేటికీ ఆ భూమిని నాగలక్ష్మికి అప్పజెప్పకుండా ఆ భూస్వామే అనుభవిస్తున్నాడు. ఇప్పుడు రాష్ట్ర క్యాబినెట్ దళితులను రైతులుగా మారుస్తామంటూ అసైన్డ్ చట్ట సవరణకు అనుమతించింది. దీనిప్రకారం పైన చెప్పుకున్న భూమికి యాజమాన్య హక్కు ఎవరికి కల్పిస్తారో ప్రభుత్వమే చెప్పాలి. పేదలకు భూ పంపిణీ కోసం అసైన్డ్ భూములపై అధ్యయనం చేయడానికి రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు నాయకత్వంలో 13 మంది ఎమ్మెల్యేలతో 2022 అక్టోబర్‌లో కమిటీని నియమించింది ప్రభుత్వం. ఈ కమిటీ తమిళనాడు, కర్ణాటకలో అధ్యయనం చేసి 10 నెలల అనంతరం నివేదిక ఇచ్చింది. ఈ నివేదికను ఇప్పటికీ బహిరంగ పరచలేదు. 1954 నుండి 2002 మధ్య అసైన్డ్ భూములు పొందిన దళితులు, పేదలకు పూర్తి యాజమాన్యపు హక్కులు కల్పిస్తామని ఈ నెల 12వ తేదీన జరిగిన మంత్రివర్గ సమావేశం నిర్ణయించింది. ఈ భూమిని ఎవరికైనా అమ్ముకోవచ్చు, ఎవరైనా కొనుక్కోవచ్చన్న చట్ట సవరణకు క్యాబినెట్ ఆమోదించింది. ఈ నిర్ణయం వల్ల 15 లక్షల 21 వేల కుటుంబాల వారు పేదరికం నుండి బైటపడి సంపన్నులుగా మారతారని పాలక వర్గాలు ఊదర కొడుతున్నాయి. ఈ చట్ట సవరణ వల్ల ఎవరికి లాభం? ఎవరికి నష్టం? ఒకసారి పరిశీలిద్దాం. స్వాతంత్ర్యానంతరం ఉమ్మడి రాష్ట్రంలో వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఉద్యమ పోరాటాల ఫలితంగా సుమారు 58 లక్షల ఎకరాల భూమిని ప్రభుత్వం పేదలకు అసైన్ (ఇచ్చింది) చేసింది. ఈ భూమిలో కొంత పెత్తందార్లు, పలుకుబడి కల్గినవారు దౌర్జన్యంగా పేదల నుండి లాగేసుకోసాగారు. ఈ దుర్మార్గాన్ని అరికట్టడానికి ఈ భూమిని తిరిగి పేదలకు చెందేలా 1977లో ఆనాడు సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న ఎస్.ఆర్.శంకరన్ ప్రభుత్వాన్ని ఒప్పించి పిఓటి యాక్ట్ 9/77 అసైన్డ్ చట్టం తెచ్చారు. ఈ చట్టం ప్రకారం భూమి లేని పేదలు రెండున్నర ఎకరాల మాగాణీ, 5 ఎకరాల మెట్ట పొందవచ్చు. మించి ఉన్నవారు అసైన్డ్ భూములు పొందడానికి అనర్హులు. అసైన్డ్ భూములను పొందిన వారు, వారి వారసులు అనుభవించాలి కాని అమ్మకాలు, కొనుగోలు చేయరాదు. ఎవరైనా బలవంతంగా, దౌర్జన్యంగా అసైన్డ్ భూములను కొనుగోలు చేసినా, అన్యాక్రాంతం చేసినా అసైన్డ్ చట్టం సెక్షన్ 6 ప్రకారం శిక్షార్హులు. తిరిగి మా భూమి మాకు కావాలని భూమిని కోల్పోయిన



వారు గాని, వారి వారసులు గాని ప్రభుత్వాన్ని కోరితే తిరిగి అప్పగించాలి. అలా చేయకపోతే చట్టరీత్య శిక్షార్హులు. చివరికి కోర్టుల ద్వారా పేదలు తిరిగి ఆ భూమిని పొందవచ్చు. ఈ భూములు సెక్షన్ 5 ప్రకారం రిజిస్ట్రేషన్ చేయకూడదు. ఒక్క మాటలో చెప్పాలంటే అసైన్డ్ చట్టం పేదల భూములకు కవచ కుండలం లాంటిది. ఇంతటి ప్రాధాన్యత కల్గిన చట్టాన్ని మరింత బలోపేతం చేసి అమలు చేయాల్సింది పోయి పాలక వర్గాలు భూస్వాముల ఒత్తిడికి తలొగ్గి పేదలకు తీవ్రమైన ద్రోహం చేస్తున్నాయి. అసైన్డ్ చట్టం ఇంత పకడ్బందీగా ఉన్నప్పటికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 25 లక్షల ఎకరాలు అన్యాక్రాంతం అయినట్లు 2006లో కోనేరు రంగారావు భూ కమిటీ నివేదిక ఇచ్చింది. ఈ భూములను వారికి తిరిగి ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరింది. ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న రాజశేఖర రెడ్డి 2006 మార్చిలో జరిగిన అసెంబ్లీ సమావేశంలో మాట్లాడుతూ తన తండ్రి రాజారెడ్డి తెలిసో, తెలియకో 300 ఎకరాలు అసైన్డ్ భూములు పొందారని, తక్షణమే ఈ భూములను తిరిగి ఆ పేదలకు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఆయనతో పాటు ఆనాడు ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న చంద్రబాబు నాయుడు కూడా నెల్లూరు జిల్లా బాలాయిపాలెం మండలంలో సుమారు 500 ఎకరాలు బినామీ పేర్లతో అనుభవిస్తున్నారని ఇలాంటి అన్యాక్రాంతమైన భూములను గుర్తించి 6 నెలల లోపు తిరిగి కోల్పోయిన పేదలకు ఇస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ అమలు కాలేదు. 1954 నుండి 2002 మధ్య కాలంలో అసైన్డ్ భూములు పొందిన పేదలకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పిస్తామని తాజాగా మంత్రి వర్గం నిర్ణయించింది. ఈ నిర్ణయం ప్రకారం అసైన్డ్ భూములు పొందిన లబ్ధిదార్ల కంటే అక్రమంగా, దౌర్జన్యంగా పొందిన భూస్వాములకే ప్రయోజనం జరుగుతుంది. ప్రస్తుతం ఉమ్మడిగా ఉన్న 13 జిల్లాల్లో 15,21,160 కుటుంబాలకు చెందిన 27,41,697 ఎకరాలకు యాజమాన్యపు హక్కులు కల్పిస్తామని ప్రభుత్వం చెబుతున్నది. మరోపక్క ఆనాడు ప్రభుత్వం నియమించిన కోనేరు రంగారావు భూ కమిటి లక్షలాది ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయని చెప్పింది. నేడు అనేక జిల్లా అధికారులు కూడా అన్యాక్రాంతమైనట్లు ప్రభుత్వానికి నివేదికలు ఇచ్చినట్లు తెలుస్తుంది. మరి యాజమాన్యపు హక్కులను భూమి పొందిన నిజమైన పేదలకు కల్పిస్తారా? లేదా దౌర్జన్యంగా అనుభవిస్తున్న భూస్వాములకు హక్కులు కల్పిస్తారా? ప్రభుత్వం చెప్పాలి. భూమి వివరాలను బహిరంగ పర్చవలసిన అవసరం ఉంది. రాష్ట్రంలో అనేక జిల్లాల్లో డెల్టా, పారిశ్రామిక, నేషనల్ హైవే, ఎస్ఇజెడ్, సముద్రతీర ప్రాంతంలో పేదల నుండి బలవంతంగానూ, పావలో పాతికో ఇచ్చి సారావంతమైన, విలువైన భూములను... భూస్వాములు, రాజకీయంగా పలుకుబడి కల్గినవారు సొంతం చేసుకొని...చేపలు, రొయ్యల చెరువులు, ఫామ్‌హౌస్‌లు కట్టుకొని అనుభవిస్తున్నారు. అసైన్డ్ చట్టం ప్రకారంగా తిరిగి మా భూములు మాకు కావాలని చాలా చోట్ల పేదలు తిరగబడుతున్నారు. తిరిగి భూములు స్వాధీనం చేసుకోవడానికి ఉద్యమిస్తున్నారు. అంతిమంగా కోర్టులను ఆశ్రయిస్తున్నారు. అనివార్యంగా అక్రమంగా అనుభవిస్తున్న వారు తిరిగి ఆ భూములను ఇవ్వక తప్పడం లేదు. అక్రమంగా ఆర్జిస్తున్న భూస్వాములు తిరిగి పేదలకు ఇవ్వకుండా ఉండడానికి ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చారు. ఈ ఒత్తిడికి తలొగ్గి అసైన్డ్ చట్టం పీక నొక్కడానికే రాష్ట్ర క్యాబినెట్ చట్ట సవరణకు అంగీకరించింది. ఉదాహరణకు ఏలూరు జిల్లా దోసపాడు, అనంతపురం జిల్లా ముకుందాపురం, కృష్ణా జిల్లా ఇలపర్రు, కడప జిల్లా కాశినాయనా గ్రామాలకు చెందిన అసైన్డ్ భూములను విజయవాడ, హైదరాబాద్, చెన్నై, బెంగళూరు మొదలగు ప్రాంతాలకు చెందిన భూస్వాములు వందలాది ఎకరాలు అక్రమంగా అనుభవిస్తున్నారు. మరి ఈ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని తిరిగి ఆ పేదలకు ఇచ్చి యాజమాన్యపు హక్కులు కల్పిస్తుందా? బినామీ పేర్లతో అనుభవిస్తున్న ఆ భూస్వాములకే కట్టబెడతారా? వాన్‌పిక్ కు ఇచ్చిన 13 వేల ఎకరాల అసైన్డ్ భూములను, అమరావతిలో అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు అక్రమంగా అనుభవిస్తున్న 2 వేల ఎకరాల అసైన్డ్ భూములు తిరిగి పేదలకు ఇస్తారా? లేదా వారికే కట్టబెడతారా? అనేది ప్రశ్నార్థకం. కాని 2006లో నాటి ప్రభుత్వం ఏ రకంగా అయితే భూములను ఆక్రమించుకున్న పెద్దలకే అసైన్డ్ చట్టాన్ని సవరించిమరీ కట్టబెట్టిందో ప్రస్తుతం జరిగేది కూడా అంతే. ప్రభుత్వం చెప్తున్న మాటలు నమ్మి మా భూములకు హక్కులు రావడంతో మేము అమ్ముకోవచ్చు. కోటీశ్వరులు కావచ్చు అని నమ్మేవారు ఉన్నారు. ఇది పచ్చి దగా, మోసం. ఎందుకంటే అసైన్డ్ చట్టం అమలులో ఉండగానే పెత్తందార్లు పేదల భూములను అనుభవిస్తున్నారు. భూములు కోల్పోయిన దళితులు, చైతన్య వంతమైన వారి వారసులు ఈ చట్టం ఉంది కాబట్టే పోరాడి తిరిగి సాధించుకుంటున్నారు, భూములను రక్షించుకుంటున్నారు. రేపు ఈ చట్ట సవరణ అమలులోకి వస్తే ఈ రాష్ట్రంలో ఒక్క దళితుడి చేతిలో చారెడు భూమి కూడా మిగలదు. కాబట్టి మన రాష్ట్రంలో కోనేరు రంగారావు భూ కమిటి ఇచ్చిన నివేదిక ఆధారంగా, ప్రభుత్వ లెక్కలు, వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, దళిత సంఘాలు చెబుతున్న లెక్కల ప్రకారం సుమారు 15 లక్షల ఎకరాలు అన్యాక్రాంతమైనట్లు తెలుస్తుంది. ముందు ఈ వివరాలను బయట పెట్టాలి. చట్టానికి విరుద్ధంగా రెండున్నర ఎకరాల మాగాణీ, 5 ఎకరాలకు పైగా మెట్ట భూమిని అక్రమంగా అనుభవిస్తున్న వారి నుండి తిరిగి తీసుకోవాలి. ఒక వేళ అసైన్డ్ భూమి పొందిన దళితులు, బలహీన వర్గాలకు చెందిన పేదలు తమ అవసరాల కోసం అమ్ముకుంటే అటువంటి భూమిని ప్రభుత్వమే భూ కొనుగోలు పథకం కింద కొని అదే గ్రామంలో భూమి లేని పేదలకు పంచాలి. ఇది చెయ్యకుండా కూలీలను రైతులుగా మారుస్తానని చెప్పి తడి గుడ్డతో గొంతు కోసినట్లు చట్టాన్ని సవరించి అక్రమంగా అనుభవిస్తున్న వారికి యాజమాన్యపు హక్కులు కల్పించడం దళిత, బలహీన వర్గాల కుటుంబాలకు తీవ్రమైన ద్రోహం చేయడమే. కాబట్టి ప్రభుత్వం చెబుతున్న అసైన్డ్ చట్ట సవరణ వల్ల ఆక్రమణదారులకే ఎక్కువ మేలు జరిగి పేదలకు తీవ్రమైన అన్యాయం జరిగే అవకాశం కనిపిస్తుంది. ప్రభుత్వం ఈ సవరణలను ఉపసంహరించక పోతే పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాల్సి వస్తుంది.

## కూలుతున్న దృశ్యాలు

ఒంటరిగా కాదు
నలుగురూ నడిచే రహదారిపైకెళ్ళగానే
తమలో తామేదో వెకిలినవ్వులతో ఎదురవుతూ
నాలో నేను చిత్రించుకున్న ఊహాసౌధాలన్నీ
ఒక్కొక్కటిగా కూలుతున్న దృశ్యాలు

ఇంతకాలమూ
నా చుట్టూ బూతద్దాలే ఉన్నాయేమో
ఒక్కదానిలోనూ నేనెలా కనిపిస్తున్నానో
నాకేమాత్రం నిజం తెలియనివ్వలేదని
గుసగుసలాడుకుంటూ నిజ దర్పణంలో
శకలాలు శకలాలుగా కూలుతున్న దృశ్యాలు



అమాయకత్వం కాకపోతే
నీటిమట్టంలాగానే
నీటి అడుగునా ఒకేలా ఉండదు కదా
ఆంతరంగికులెవరో
అట్టడుగున ఎత్తుపల్లాల్ని చేయి పట్టి చూపగానే
ఆ మైదానంలోకి చేరగానే చిరు జల్లులేవో
అప్పుడే నడక నేర్చుకుంటున్న పసివాడి
పాదాల్లా
తడబడుతూ కూలుతున్న దృశ్యాలు

కుంభవృష్టులతో జత కట్టినట్లున్నాయి
ప్రవహించి ప్రవహించి
దుఃఖం ప్రవాహమై పరుగులిడుతోంది
ఆకాశంలోని నీళ్ళన్నీ పిండేసాక
కూలుతున్న దృశ్యాలు కనబడవు

నేలను ముద్దాడుతున్న ఆకాశం
సిగలో
చిత్రితమైన సౌందర్యాత్మక దృశ్యంలో
ఒక ముత్యమేదో మెరుస్తోంది !

**– దార్ల వెంకటేశ్వరరావు,**

## అంబటి మనోజ్ సాయికి నివాళులర్పించిన ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి, జూలై 22 (ప్రజాపాలన ప్రతినిధి):చిలుకానగర్ డివిజన్ తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అంబటి జగదీష్ కుమారుడు కీర్తి శేషులు అంబటి మనోజ్ సాయి ముదిరాజ్ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని మనోజ్ సాయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే అంబటి శారద జగదీష్ ముదిరాజ్ లను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గొర్రెలు మేకల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ డి.బాలరాజు, బీఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, లేతాకుల రఘుపతి రెడ్డి, పల్లే నర్సింగరావు, పిట్టల నరేష్ ముదిరాజ్, గుడి మధుసూదన్ రెడ్డి, ఈరెల్లి రవీందర్ రెడ్డి, తిరుమలేష్ శ్రీకాంత్, వినోద్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు పడుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి వాళ్లకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చాలా కోప ప్రజల ప్రాముఖ్యంగా ఉండాలని కోల్పోయే విధంగా ఉండే ఇళ్లల్లో ఉండకూడదని కరెంటు జాగ్రత్తగా కాకకూడదని జాగ్రత్తగా ఉండాలని బషీరాబాద్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎం . రమేష్ ప్రజలను కోరారు . విలేకరులతో మాట్లాడుతూ ఆయన తుఫాన్ వర్షాలు పడుతున్నందున ప్రజల ప్రజల అప్రమత్తంగా ఉండాలని కోరారు. కూలిపోయిన ఇండ్లలో ఉండకూడదని కమ్యూనిటీ హాల్లో గ్రామపంచాయతీ కార్యాలయాలు కమిటీలు ఫంక్షన్ హాల్లోకి వెళ్లాలని ప్రజలను కోరారు. మండలంలో కొరివి చెడు జీవన్ గి గ్రామాలను ఆయన పరిశీలించారు. తుఫాన్లో కురిసిన వర్షానికి చిన్న చిన్న నదులను కాలువలను గ్రామాల్లో సమీపంలో నదీ ప్రవహిస్తున్న నీటిని పరిశీలించారు. గ్రామంలో విధులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం ఆదుకోవడానికి సిద్ధంగా ఉందని తెలిపారు.

## పిడకల వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శించిన మల్లు నందిని



బోనకల్ , జులై 22 ప్రజాపాలన ప్రతినిధి:మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మరణించిన పిడకల వెంకటేశ్వర్లు కుటుంబాన్ని శనివారం సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని పరామర్శించారు. అనంతరం ఆయన చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేసారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు, బ్రాహ్మణపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు గంగసాని రాఘవరావు, డిసిసి కార్యదర్శి బంధం నాగేశ్వరరావు, ముష్టికుంట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు పిల్లలమర్రి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నాకు, నా కుటుంబానికి రక్షణ కల్పించండి

**బీజేపీ నాయకుడు తిరుపతి రెడ్డి**



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): తనకు తన కుటుంబానికి ప్రాణాలను రక్షణ కల్పించాలని బిజెపి నాయకుడు తిరుపతిరెడ్డి సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర కు విన్నవించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బిజెపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ తిరుపతిరెడ్డి తన గోడును మీడియా ముందు వెల్లబోసుకున్నారు. 2018 సంవత్సరంలో ఆల్వాల్ గ్రామం లో 3 ఎకరాల 31 గుంటల స్థలాన్ని తన పేరు పై,తన కుటుంబ సభ్యుల పేర్ల మీద స్థలం తాను కొన్నానని తెలిపారు. సదరు స్థలాన్ని ఆక్రమించడానికి స్థానిక అధికార పార్టీ నాయకుడు, అతని అనుచరులు ప్రయత్నం చేస్తున్నారన్నారని ఆయన వాపోయారు.ప్రభుత్వ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా చర్యలు తీసుకోలేదని, తనకు, తన కుటుంబ సభ్యులకు ప్రాణ హాని ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రక్షణ కల్పించాలని పలువురు పోలీస్ అధికారులను కలిసినా ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు. కమీషనర్ స్టీ ఫెన్ రవీంద్ర పై తనకు పూర్తిస్థాయి నమ్మకం ఉందని, తన స్థలం విషయం లో దౌర్జన్యానికి పాల్పడుతున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొని తనను రక్షించాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఆయన తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మణిపూర్ మహిళల పై జరిగిన అత్యాచారాలను ఖండించిన సీపీఐ



మంచిర్యాల టౌన్, జూలై 22, ప్రజాపాలన: మణిపూర్ మహిళల పై జరిగిన అత్యాచారాలను ఖండించిన సీపీఐమందమర్రి పట్టణ కార్యదర్శి కామెర దుర్గారాజ్. ఈ సందర్భంగా శనివారం పట్టణం లో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చాక దళితులపై గిరిజనులపై మహిళల పై దాడులు పెరిగాయని వాటిని అరికట్ట కుండా నేరస్తులకు సన్మానం చెయ్యడం నేరస్తులకు శిక్షలు పడవు అనే అభిప్రాయం ఏర్పడటం వల్లే హత్యలు అత్యాచారాలు పెరిగాయని ఆరోపించారు. మణిపూర్ మహిళల పై అత్యాచారాలు జరిగిన సమర్దించు కోవడం వారి మూర?త్వానికి నిదర్శనమని అన్నారు. ఈ సంఘటన జరిగిన 70 రోజుల వరకు నిందితులను అరెస్ట్ చేయకపోవడం ఘటన వీడియో రూపంలో వచ్చి ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత వచ్చాక అరెస్టు చెయ్యడం అప్పటి వరకు ప్రభుత్వం పోలీసులు చర్య తీసుకోకపోవడం వెనుకాల ప్రభుత్వ మద్దతు ఉన్నట్లే అని బీజేపీ వచ్చినప్పటి నుండి విద్వేషం పెంచడం వల్లే నేడు మనిషిని మనిషిగా చూడకుండా మతం తో చూస్తున్నారని ప్రజల మధ్య స్నేహ భావం ఉండాలంటే బీజేపీని సాగనంపాలని అన్నారు.

## అత్యాచార దాడులను తీవ్రంగా ఖండించిన బి ఎస్ పి



మంచిర్యాల టౌన్, జూలై 22, ప్రజాపాలన: భారత స్త్రీలపై మణిపూర్ లో జరిగిన పైశాచిక అత్యాచార దాడులను తీవ్రంగా ఖండించిన మంచిర్యాల జిల్లా బి ఎస్ పి పార్టీ. బి ఎస్ పి రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు శనివారం ఐ బీ చౌరస్తాలో బిఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర బి ఎస్ పి మంచిర్యాల నియోజకవర్గం ఇంచార్జి బద్రి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్ లో మహిళల పై అసభ్యకరంగా ప్రవర్తించిన మానవ మృగాలకు ఉరిశిక్ష అమలు చేయాలనికేంద్ర హోం శాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని మణిపూర్ లో మహిళలపై జరిగిన ఘటన సర్వసభ్య సమాజం తలదించుకునేలా చేసిందని మహిళలను నగ్నంగా రహదారులపై తిప్పుతూ రాక్షస ఆనందం పొందిన మానవ మృగాలపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకొని ఉరిశిక్ష అమలు చేసి భారత స్త్రీలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఎస్ పి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ఎం వి గుణ మంచిర్యాల జిల్లా ఇన్చార్జ్ కాదాసి రవీందర్ సీనియర్ నాయకులు సిరికొండ బోస్ మహిళా అధ్యక్షురాలు బొడ్డు వినోద జోనల్ సీనియర్ నాయకురాలు అర్చన కిరణ్ జాగిరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 2న మాదిగల విశ్వరూప మహాసభ జయప్రదం చేయాలి



ఆసిఫాబాద్ జిల్లా జూలై 22 (ప్రజాపాలన, ప్రతినిధి) : ఆగస్టు రెండో వారంలో హైదరాబాద్ లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేసి, ఎస్సీ వర్గీకరణ పై తాడో పేడో తెలుసుకుందామని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, అనుబంధ సంఘాల కార్యకర్తలతో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, జిల్లా ఇన్చార్జ్ కాంబ్లే బాలాజీ మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ ఆగస్టు రెండో వారంలో జరిగే మాదిగల విశ్వరూప మహాసభను ప్రతి ఒక్క మాదిగ ఉపకులాలు, ఇంటికి తాళం వేసి హలో మాదిగ, చలో హైదరాబాద్ మహాసభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. గత 29 సం,గా ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఎన్నో సంక్షేమ పథకాలు సాధించి, ఎస్సీ, ఎస్టి, బీసీ మైనార్టీలకు, అన్ని వర్గాలకు చేదోడు వాదోడుగా నిలిచిన ఏకైక సంఘం ఎమ్మార్పీఎస్ అని అన్నారు. ఈనెల 28న జిల్లాలోని కాగజ్ నగర్ లో జరగబోయే మాదిగల సన్నాహక సభకు మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని, జిల్లాలోని మాదిగ ఉప కులాలు, విద్యార్థులు, మేధావులు, ఉద్యోగులు, ప్రతి ఒక్కరూ హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బ్రహ్మయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ రేగుంట మహేష్ మాదిగ, కన్వీనర్ సత్యనారాయణ, పాల్గొనాలని, జిల్లాలోని ఆయా మండలాల ఇన్చార్జీలు, ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి, రేగుంట సాగర్ మాదిగ ఆసిఫాబాద్ మండల ఇంచార్జ్, తదితరులు పాల్గొన్నారు.

## వరద పరిస్థితులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**



జూలై 22 (ప్రజాపాలన, ప్రతినిది) : గత మూడు రోజులుగా జిల్లాలో నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల కారణంగా ఏర్పడుతున్న వరద పరిస్థితులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాబోవు రెండు రోజులు కూడా వర్ష సూచన ఉండటంతో వరద ప్రభావిత ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, జిల్లా అధికార యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సహాయం చేసేందుకు సిద్ధంగా ఉంటుందని తెలిపారు. వరద పరిస్థితులపై ప్రజల సౌకర్యార్థం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఏ విధమైన సహాయం కోసమైనా ప్రజలు కంట్రోల్ రూమ్ నం. 9490534721, 9640378917లో సంప్రదించవచ్చని, అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, 24 గంటలు కంట్రోల్ రూమ్ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

## ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల గుర్తించాలి



చేవెళ్ల జూలై 22, (ప్రజా పాలన ):చేవెళ్లలో ఈ నెల 30వ తేదీన జరగబోయే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌర సభకు తెలంగాణ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం గారిని హైదరాబాద్ ఆయన నివాసంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఆహ్వానించి,గా అనంతరం ఉద్యమకారుల ఆత్మకారవ సదస్సు వాల్ పోస్టర్ విడుదల చేశారు..ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన చేవెళ్లలో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు విజయవంతం చేయాలని, కోరారు..తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని అన్నారు. అనేక త్యాగాలు చేసి మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలని, ఉద్యమ సమయంలో జర్నలిస్టుల పాత్ర అభినందనీయం జర్నలిస్టులకు ఇళ్ల, స్థలాలు, ఇవ్వాలని డిమాండ్ చేశారు.. ఉద్యమయ సమయంలో పనిచేసిన ఉద్యమకారులకు డబల్, బెడ్ రూమ్, దళిత బంధు, కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు డా,,చీమ శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు దేశమొల్ల ఆంజనేయులు,చేవెళ్ల పార్లమెంటు ఇంచార్జి యాలాల మహేశ్వర్ రెడ్డి, జిల్లా మీడియా కార్యదర్శి బేగరి రాజు,ఉద్యకారుల ఫోరమ్ మొయినాబాద్ మండల అధ్యక్షుడు న్యాలట మహిపాల్, తెలంగాణ ఉద్యకారులు రామకృష్ణ,ఆకుల నవీన్ కుమార్,బేగరి అరుణ్,శ్రీకాంత్ రెడ్డి,శివ,రమేష్, తదితరులు పాల్గొన్నారు

## అలుపు ఎరగని కామ్రేడ్ భూ పోరాటంలో కీలకమైన పాత్ర పోషించిన కామ్రేడ్ కట్టెల సత్తయ్య మృతి సీపీఎం పార్టీకి తిరని లోటు





ఇబ్రహీంపట్నం జూలై తేదీ 22 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామంలో శనివారం సీపీఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ కట్టెల సత్తయ్య మృతి చెందారు సత్తయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.సామెల్ మాట్లాడుతూ సత్తయ్య మృతి సీపీఎం పార్టీకి తీరని లోటని అన్నారు. పోల్కంపల్లి గ్రామంలో పార్టీ కార్యక్రమంలో చురుగా పాల్గొనే వారని అన్నారు. భూ పోరాటం కులీ పోరాట ఉద్యమంలో పట్టిన జెండాను వదలకుండా కడవరకు నిలిచిన తన ఊపిరిగా తుది శ్వాస వరకు నీడ నీడారంబరంగా నిలిచిన కామ్రేడ్ సత్తయ్య ముందుండి నడిపించే వారని ఆయన గుర్తుచేశారు. పట్టిన ఎర్రజెండాను కడవరకు వదలకుండా పని చేశారని తెలిపారు. కమ్రెడ్ సత్తయ్య ఆశయ సాధన కోసం పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సీహెచ్ జంగయ్య, మండల కమిటీ సభ్యులు రైతు సంఘం నాయకులు ఆమనుగంటి.వెంకటేష్, మండల కమిటీ సభ్యులు,.జగన్, గ్రామ శాఖ కార్యదర్శి సీహెచ్ నర్సింహ, శాఖ కార్యదర్శులు జీ.అశోక్,ఏ.నర్సింహ్మా, పి.స్వామి,నాయకులు కే.ఇస్తారీ, యాదయ్య, బాలయ్య, వెంకటేష్,బాల్ రాజ్, మహేందర్, శివ, నవీన్, నర్సింహ, ప్రజానాట్యమండలి కమిటీ సభ్యులు పాండు తదితరులు పాల్గొన్నారు.

## జిపిఆర్ నూతన కన్వెన్షన్ హాల్ ను ప్రారంభించిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి





ఇబ్రహింపట్నం జూలై తేది 22 ప్రజాపాలన ప్రతి నిధి: ఇబ్రహీం పట్నం నియో జకవర్గం నాయ కులు మర్రి నిరం జన్ రెడ్డి ఈరోజు గుర్రం గూడా లోని జిపిఆర్ (గుర్రం పెంటా రెడ్డి) కన్వె న్షన్ హల్ ప్రారంభోత్సవ కార్య క్రమంలో పాల్గొన్న సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఆదునాతన అంగులతో చాలా చక్కటి కన్వెన్షన్ హల్ నిర్మించిన నిర్వాహకులను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు కోమర్రి నిరంజన్ రెడ్డి అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో నాయకులు చామ రాంరెడ్డి, జక్క రాంరెడ్డి,చమ కృష్ణారెడ్డి, కటిక రామ్ రెడ్డి, లక్ష్మారెడ్డి మరియు స్థానిక కార్పొరేటర్లు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు అండగా నేనుంటా.. పొంగులేటి



అశ్వారావుపేట ప్రజాపాలన న్యూస్ ( ప్రతి నిధి) అశ్వారావుపేట లో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన మాజీ ఎంపీ పొంగులేటి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరం అయ్యే వరకు పంచాయితీ కార్మికులకు అండగా నేనుంటానని మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రింగ్ రోడ్డు సెంటర్లో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె శనివారం 17వ రోజు కు చేరుకుంది. ఈ సందర్భంగా మాజీ ఎంపీ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి సమ్మె చేస్తున్న వారికి సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలు మల్టీపర్పస్ విధానం రద్దు చేయటం కనీస వేతనం అమలు చేయటం సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం వంటి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పంచాయతీ కార్మికులతో చర్చించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమ్మె ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జారె ఆదినారాయణ ,జూపల్లి రమేష్, అశ్వరావుపేట సర్పంచ్ రమ్య, నరేష్, అన్నపురెడ్డిపల్లి చంద్రుగొండ ములకలపల్లి దమ్మపేట మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అశ్వరావుపేట గ్రామపంచాయతీ మండల జేఏసీ నాయకత్వం పాల్గొన్నారు.

## ఇ.సి. శేఖర్ గౌడ్ మామ ఇబ్రహీంపట్నం బడుగు బలహీన వర్గాల నాయకులు కాంగ్రెస్ పార్టీ



ఇబ్రహింపట్నం జూలై తేది 22 ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ విషయం మీడియాకు వచ్చిన సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో విభేదాలు ఉంటే ఏమన్నా తప్పులు జరిగి ఉంటే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులందరూ కూర్చొని మాట్లాడుకోవాలి తప్ప,లేదా డిసిసి గారికి గాని గాంధీ భవన్లో గాని రాతపూర్వకంగా ఇచ్చుకోవాలి కానీ ఈ విధంగా మీడియాకెక్కి కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసే విధంగా కాంగ్రెస్ పరువు తీయొద్దని మనసు పూర్తిగా అందర్నీ కోరుతున్న రాహుల్ గాంధీ గారు టిపిసిసి ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి గారు ఎంత క్లియర్ గా చెప్పిన మనము అర్థం చేసుకోకపోవడం వల్ల నష్టం మనకే ఆలోచించండి ఇలాంటివి మీడియాకు వస్తే కాంగ్రెస్ పార్టీని బజార్లో పెట్టిన వాళ్ళమవుతాం మన పరువు మనమే తీసుకున్న వాళ్ళం అవుతాం దయచేసి అందరూ అర్థం చేసుకోండి అందరం ఒకటై కూర్చుని మాట్లాడుకుందాం.

మీ శేఖర్ గౌడ్ మామ.

## ఎల్ఈఆర్పీ, ఎంఐఎస్ లకు నియామక పత్రాల అందజేత




ప్రజాపాలన, వనపర్తి జిల్లా ప్రతినిధి: వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి విద్యాశాఖలో ఎంపికైన (ఎల్ఈఆర్పీ) 18 మంది సమ్మిళిత విద్యా సమన్వయకర్తలకు, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు,(ఎంఐఎస్ )మండల మేనేజ్ మెంట్ ఇన్ఫర్మేషన్ కంప్యూటర్ ఆపరేటర్లకు శనివారం నియామకపత్రాలను అందజేశారు.

## బీఆర్ఎస్ మోసపూరిత మాటలు నమ్మొద్దు: మాజీ మంత్రి జిల్లెల చిన్నారెడ్డి



ప్రజాపాలన, వనపర్తి జిల్లా ప్రతినిధి: బీఆర్ఎస్ మోసపూరిత మాటలను ప్రజలు నమ్మొద్దని మాజీ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా గోపాల్ పేట్ మండలం ఏదుట్ల గ్రామంలో శనివారం గ్రామ కమిటీల ఏర్పాటు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని, నిరుద్యోగులకు నెలకు రూ. 4000 చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. ఆడబిడ్డలకు రూ. 500 గ్యాస్ సిలిండర్ అందజేయడంతో తో పాటు ఇందిరమ్మ ఇంటికి రూ. 5 లక్షల సాయం అందజేస్తామని తెలిపారు. అమరవీరుల కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం, అమరుల తల్లిదండ్రులకు రూ. 25 వేల పెన్షన్ ఇస్తామని పేర్కొన్నారు. 18 సంవత్సరాలు పైబడిన విద్యార్థులకు ఎలక్ట్రిక్ స్కూటీ, వెనుకబడిన వర్గాల విద్యార్థులందరికీ ఫీజు రియింబర్సు మెంట్ ను అమలు చేసి అండగా ఉంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, జడ్పిటీసీ రాజేంద్ర ప్రసాద్ యాదవ్, నాయకులు రాజేశ్వర రెడ్డి, పర్వతాలు యాదవ్, కుంటి వెంకటేష్, గోపాల్పేట్ మండలం ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి, రేవల్లి మండల అధ్యక్షులు పర్వతాలు, రేవెల్లి మండల ప్రధాన కార్యదర్శి సురేష్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి ధీరమల్లు, నాగన్న గౌడ్, సుధాకర్ రెడ్డి, రాముల యాదవ్, పర్వతాలు, వెలుమ రాజు, మెంటపల్లి, ధర్మారెడ్డి, ఎన్ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, ఎన్ఎస్ యు ఐ మండల ఉపాధ్యక్షులు వెంకటేష్, గోపాల్పేట్ మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధు, జైపాల్ రెడ్డి, విష్ణువు, మోహన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కలెక్టర్ కు ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి వినతి



మేడిపల్లి, జూలై22 (ప్రజాపాలన ప్రతినిధి): ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ ఆమయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఉప్పల్ నియోజకవర్గ సమస్యలను వివరించి ఉప్పల్ నియోజకవర్గానికి ఎస్ డి ఎఫ్ నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. డిగ్రీ కాలేజీకి స్థలం కేటాయించాలని, కాప్రా, చర్లపల్లి రామంతాపూర్, చెరువుల వద్ద చత్ పూజ, సూర్య భగవాన్ పూజ కొరకు ప్రత్యేక కొలనులను ఏర్పాటు చేయాలని, జీవో నెంబర్ 58 ,59 దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు త్వరగా పట్టాల పంపిణీ చేయాలని తెలిపారు. అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, లేతాకుల రఘుపతి రెడ్డి, కాటేపల్లి రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన

**పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించండి..**
**సిఐటియు రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**





చేవెళ్ల జులై 22, (ప్రజా పాలన): చేవెళ్ల నియోజకవర్గం మోయినాబాద్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె 17వ రోజుకు చేరుకోగా, ఈ సమ్మెకు సిఐటియు రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మద్దతు తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు కరోనా సమయంలో ప్రజలందరికీ అనేక సేవలు చేశారని వారి ప్రాణాలు తెగించి సైతం ప్రజలకు సేవలు చేశారని, కానీ ప్రభుత్వం వారి సేవలను గుర్తించడం లేదని, అందుకు నిదర్శనం గ్రామపంచాయతీ కార్మికులకు 30% పిఆర్సి ప్రకటించకపోవడం అదేవిధంగా గ్రామపంచాయతీ కార్మికులకు రెండు మూడు నెలలకు ఒకసారి జీతాలు వస్తున్నాయని అయినప్పటికీ వాళ్లు గ్రామాలలో పని చేస్తున్నారని అన్నారు.. గ్రామపంచాయతీ కార్మికులపై సర్పంచులు సెక్రెటరీల వేధింపులు ఎక్కువయ్యాయని అన్నారు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలన్నీ పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ మొయినాబాద్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, సుధాకర్, కృష్ణ, మాణిక్యం గ్రామపంచాయతీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## వర్షాకాలంలో విద్యుత్ పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఈ రాముడు



మేడిపల్లి,జూలై 22 (ప్రజాపాలన ప్రతినిధి):వర్షాకాలం నేపథ్యలో విద్యుత్ ప్రమాదాలు సంభవించకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హబ్సిగూడ సర్కిల్ ఎస్ఈ కే రాముడు సూచించారు. శనివారం ఉప్పల్లోని ఎస్ఈ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఫిర్యాదులపై తక్షణమే స్పందించేందుకు సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు తెలిపారు. చెట్టుకొమ్మలు విరిగి పడటం, విద్యుత్ స్తంభాలు విరగడం, విద్యుత్ ప్రమాదాలు సమస్యలు ఏర్పడితే వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. విద్యుత్ ఫిర్యాదుల కోసం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ 1912 ఉందని, దీంతోపాటు సంబంధిత అధికారుల నెంబర్ కూడా ఫిర్యాదు చేయవచ్చని ఆయన తెలిపారు. వర్షాకాలంలో విద్యుత్ స్తంభాల వద్దకు వెళ్లకుండా ఉండాలని ఏదైనా సమస్య వస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యుత్ తీగలకు అడ్డుగా చెట్టు కొమ్మలు ఉంటే అధికారులకు తెలియజేయాలని కోరారు. ఇప్పటికే 90% మంది విద్యుత్ వినియోగదారులు ఆన్లైన్లో విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నారని, ప్రజలు గూగుల్ పే, ఫోన్ పే, పేటీఎం ద్వారా విద్యుత్ బిల్లులను చెల్లించవచ్చని తెలిపారు.అన్ని ఆన్లైన్ పేమెంట్ లతోపాటు బ్యాంకులలో కూడా విద్యుత్ బిల్లులు చెల్లించే సదుపాయం ఉందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సకాలంలో విద్యుత్ బిల్లులను చెల్లించి విద్యుత్ శాఖ అభివృద్ధికి పాటుపడాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డీఈ టెక్నికల్ ఎం సూర్యనారాయణ, ఎస్ ఏ ఓ హనుమా, డీఈ (ఆపరేషన్) సైనిక్ పురి సుభాష్, హబ్సిగూడ డీఈ సాయి ప్రసాద్, కీసర డీఈ ఎల్. భాస్కర్, డీఈ (డిపిఇ) జె. శ్రీనివాస్, డీఈ (నిర్మాణం) సత్యమ్మ, ఏడీఈ బాలకృష్ణ, హబ్సిగూడ సర్కిల్ ఏఈలు పాల్గొన్నారు.

## మణిపూర్ మారణకాండకు ప్రధాని క్షమాపణ చెప్పాలి

**అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు ముల్కల్ల రాందాస్**



లక్షెట్టిపేట, జులై 23 , ప్రజాపాలన: మణిపూర్ లో మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించి అత్యాచారం చేసిన ఘటన చోటు చేసుకోవడం పై భారత ప్రధాని క్షమాపణలు చెప్పాలని అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు ముల్కల రామదాసు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ విజ్ఞాన మందిరంలో మణిపూర్ లోని మారణకాండను నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్ లోని బీజేపీ ప్రభుత్వం, కేంద్రంలోని మోడీ సర్కార్ నిర్లక్ష్యం వల్లనే రెండు తెగల మధ్య ఘర్షణ జరిగిందని వాపోయారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి ఉంటే ఇలాంటి మరణకాండ జరిగేది కాదన్నారు. సంఘటన జరిగిన 78 రోజులకు ప్రధాని స్పందించడం చాలా దారుణం అన్నారు. పార్లమెంట్లో ప్రతిపక్షాల ప్రశ్నిస్తాయని భయంతోనే ప్రధాని స్పందించారని ఆయన కళ్ళల్లో ఎలాంటి పశ్చాతాపం లేదన్నారు. ద్వేషపూరితమైన రాజకీయాలు చేయటం బీజేపీకి తగదన్నారు. ఇప్పటికైనా మణిపూర్లో శాంతి నెలకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శాతరాజు రాజన్న,రాష్ట్ర నాయకులు ఆవునూరి లచ్చన్న, దమ్మ నారాయణ జిల్లా నాయకులు శనిగారపు లింగన్న, మాలెం చిన్నన్న, మండల ప్రధాన కార్యదర్శి బైరం రవి, ఉపాధ్యక్షులు బైరం లింగన్న, గుత్తికొండ శ్రీధర్, గరిసె రవీందర్, చుంచు రమేష్, వేముల రాజలింగు, వేముల ప్రేమ్ సాగర్, సామనపల్లి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ లక్ష్యాలను పూర్తి చేసి ఎఫ్సిఐకి అందించాలి




మంచిర్యాల బ్యూరో, నిర్మల్, జూలై 22, ప్రజాపాలన: జిల్లాలో సిఎంఆర్ లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ఎఫ్సిఐకి అందించాలని జిల్లా పాలనాధికారి వరుణ్ రెడ్డి అన్నారు. శనివారం సమీకృత కలెక్టరేట్లో రైస్ మిల్లర్లు, ఎఫ్సీఐ, సివిల్ సప్లయ్ అధికారులతో సిఎంఆర్ సేకరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో మిల్లర్లకు కేటాయించిన సిఎంఆర్ డెలివరీ చేసేందుకు సరిపడా గోదాంలు లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని మిల్లర్లు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. వర్షాలు, హమలిల కొరత వలన సిఎంఆర్ బియ్యాన్ని సకాలంలో అందించలేక పోతున్నామని తెలిపారు. 2023 ఖరీఫ్, రబీ సీజన్ల సిఎంఆర్ సేకరణకు 2లక్షల 12 వేల మెట్రిక్ టన్నుల బియ్యం రావలసి ఉందన్నారు. సామర్థ్యం గల గోడౌన్ కావాల్సి ఉందని,. డిచ్ పల్లి,. తోపాటు. ఆదిలాబద్,. తదితర. వాటికి అనుమతి ఇవ్వాలని ఆన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైస్ మిల్లర్ల సమస్యలను పరిష్కరిస్తామని , . సిఎంఆర్ డెలివరీలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. బియ్యం నిల్వలకు సరిపోను గోదాములను కేటాయించవలసిన భాద్యత ఎఫ్సీఐపై ఉన్నందున తగిన ఏర్పాటు సకాలంలో చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం కేటాయించిన సిఎంఆర్ లక్ష్యాన్ని మిల్లర్లు చేరుకోవాలని ఆన్నారు. మిల్లులకు కేటాయించిన ధాన్యం నిలువలను పరిశీలించాలని సివిల్ సప్లయ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై. అధికారి,. రైస్ మిల్లర్ యజమానులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటనపై నరేంద్ర మోడీ భాధ్యత వహించాలి

**నిందితులని పట్టుకుని వారిని వెంటనే కఠినంగా శిక్షించాలి: మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా బద్రు నాయక్**



బోనకల్ జూలై 22 ప్రజా పాలన ప్రతినిధి: మణిపూర్ లో కుక్ గిరిజన మహిళలపై సాముహిక అత్యాచారం జరిపి,వారిని నగ్నంగా ఊరిగించే,ముగ్గురు మహిళలను హత్యచేసిన కిరాతకం,అనాగరికతను బిజేపి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ,హెరిమ్ వెూడీ,అమిత్ షాలే భాధ్యత వహించాలని బోనకల్ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య బద్రు నాయక్ తీవ్రంగా ఖండించారు.స్వతంత్ర వచ్చి, దశాబ్ధాలు గడుస్తున్నా ఎస్సీ,ఎస్టీలపై జరుగుతున్న అరాచకాలను అంతం చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు.దేశంలో ప్రతి రోజు ఏదో ఒక మూల ఇలాంటి సంఘటనలు జరగడం అన్యాయమని,భారతదేశంలో బడుగు,బలహీన వర్గాల ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని,బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో దాడులు రోజు,రోజుకు అధికమవుతున్నాయని ఆరోపించారు.ఈ దాడులను ఎదుర్కోవాలంటే బడుగు,బలహీన వర్గాల ప్రజలంతా ఐక్యం అయ్యేంతవరకు ఇలాంటి దాడులు జరుగుతునే ఉంటాయని ఆవేదన వ్యక్తం చేశారు.మణిపూర్ లో జరిగిన సంఘటనలు మరొక చోట జరగకుండా ఉండాలంటే బాధ్యులైన వారిని ఊరి తీయాలని అప్పుడే వారికి తగిన న్యాయం జరుగుతుందని భద్రు నాయక్ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.

## కుట్టుమిషన్ల పంపిణీ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి




ఇబ్రహీంపట్నం జూలై తేదీ 22 ప్రజాపాలన ప్రతినిధి:అబ్దుల్లాపూర్ మెట్ మండలం బాటసింగారం గ్రామంలోని పద్మావతి కన్వెన్షన్ హాల్ లో షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం రంగారెడ్డి జిల్లా మరియు గీతాచార్య ఫౌండేషన్ వారు నిర్వహించిన కుట్టు మిషన్ శిక్షణా, కుట్టు మిషన్లు సర్టిఫికెట్లు పంపిణీ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శిక్షణ పొందిన అబ్దుల్లాపూర్ మెట్ 5వ వార్డు, బాటసింగారం, బండరావిరాల గ్రామాల మరియు కుంట్లూర్ కి చెందిన మహిళలకు 140 కుట్టు మిషన్లను, సర్టిఫికేట్లను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. తదితరులు పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాల సంక్షేమమే సర్కారు లక్ష్యం


**ప్రతి చేతికి పని దొరకాలి .. ప్రతి ఒక్కరూ గౌరవంగా జీవించాలి**
**హమాలీ సంఘం భవన నిర్మాణం కోసం భూమి పూజ చేసిన మంత్రి నిరంజన్ రెడ్డి**



ప్రజాపాలన, వనపర్తి జిల్లా ప్రతినిధి: సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమమే సర్కార్ ప్రధాన లక్ష్యమని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని 8వ వార్డులో తోపుడు బండ్ల హమాలీ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం భూమి పూజ చేసి రూ. 5లక్షల ప్రొసీడింగ్ కాపీని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. సాగునీటి రాకతో సమాజంలో మార్పు మొదలయిందని పేర్కొన్నారు. తొమ్మిదేళ్లలో తెలంగాణలో విరివిగా పెరిగిన ఉపాధి అవకాశాలు పెరిగాయని వివరించారు. పొట్టకూటి కోసం వలసలు వెళ్లిన పరిస్థితి నుండి మన వద్దకే వలసలు వచ్చే సంస్కృతి మొదలయిందన్నారు. పొలాలలో నాట్ల దగ్గర నుండి రైస్ మిల్లులు, కిరాణ దుకాణాలలో కూడా ఉత్తరాది కూలీలు వచ్చి ఉపాధి పొందుతున్నారని తెలిపారు. వనపర్తి జిల్లా కావడంతో పెద్ద ఎత్తున షోరూంలు ఏర్పాటు అవుతున్నాయని చెప్పారు. రాబోయే రోజులలో నగరం మరింత విస్తరిస్తుంది.. స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, కౌన్సిలర్లు నారాయణ, నాగన్న యాదవ్, రాములు, మాజీ కౌన్సిలర్ ఉంగులం తిరుమల్, తోపుడు బండ్ల సంఘం అధ్యక్షులు బాలస్వామి, కార్మికులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# "జైలర్" ఆడియో లాంచ్..

## వెరీ స్పెషల్ గా ఈ ఈవెంట్.!




కోలీవుడ్ తలైవర్ సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా మిల్కీ బ్యూటీ తమన్నా హీరోయిన్ గా దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించిన సాలిడ్ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ చిత్రం "జైలర్". మరి ఇప్పుడు భారీ హైప్ ని రేపిన ఈ చిత్రంతో తలైవర్ తన రేంజ్ హిట్ ని అందుకోవాలని అయితే ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు.ఇక ఆల్రెడీ వచ్చిన రెండు పాటలు కూడా మంచి హిట్ కాగా ఇప్పుడు మేకర్స్ ఈ సినిమా తాలూకా గ్రాండ్ ఆడియో లాంచ్ ఈవెంట్ పై అయితే సాలిడ్ అప్డేట్ ని ఇప్పుడు అందించారు. మరి ఈ అవైటెడ్ ఈవెంట్ ని అయితే మేకర్స్ ఈ జూలై 28న చెన్నై నెహ్రు ఇండోర్ స్టేడియం లో అయితే నిర్వహిస్తున్నట్టుగా తెలిపారు.అయితే ఈ ఈవెంట్ పై అందరి కళ్ళు పడ్డాయి. ఎందుకంటే జైలర్ చిత్రాన్ని మేకర్స్ ప్ భారీ మల్టీ స్టారర్ సమాహారంగా తెరకెక్కించారు. మళయాళం నుంచి మోహన్ లాల్, కన్నడ నుంచి శివ రాజ్ కుమార్ లాంటి దిగ్గజ నటులు ఈ చిత్రంలో కీలక పాత్రలు చేయగా ఈ అందరినీ కలిసి ఓకే స్టేజ్ పై చూడొచ్చని మూవీ లవర్స్ అయితే ఎగ్జైట్ అవుతున్నారు.

## అన్ స్టాప్పబుల్ గా "బేబి" వసూళ్ల హవా.!




యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో ఆనంద్ దేవరకొండ హీరోగా వైష్ణవి చైతన్య హీరోయిన్ గా దర్శకుడు సాయి రాజేష్ తెరకెక్కించిన లేటెస్ట్ లవ్ డ్రామా "బేబి" కోసం అందరికీ తెలిసిందే. మరి మొదటి నుంచి మేకర్స్ పెట్టుకున్న అంచనాలను నిజం చేస్తూ ఈ చిత్రం భారీ హిట్ గా నిలిచి వసూళ్ల పరంగా ఊహించని రన్ ని ఇప్పుడు వరల్డ్ వైడ్ నమోదు చేసింది. ఇక నిన్నటికే 50 కోట్ల గ్రాస్ మార్క్ ని టచ్ చేసిన ఈ చిత్రం లేటెస్ట్ గా అయితే మొత్తం 8 రోజుల్లో ఏకంగా 54 కోట్ల గ్రాస్ ని టచ్ చేసినట్టుగా కన్ఫర్మ్ చేశారు. దీనితో అయితే ట్రేడ్ లో బేబి హవా అన్ స్టాప్పబుల్ గా ఉందని చెప్పి తీరాలి. ఇపుడు అలాగే లాంగ్ రన్ పై కూడా మరిన్ని గట్టి అంచనాలు ఇప్పుడు నెలకొన్నాయి. బహుశా నెక్స్ట్ వీక్ వచ్చే "బ్రో" రిలీజ్ లో కూడా ఈ సినిమా ఇదే రేంజ్ పెర్ఫామెన్స్ ని కనబరిస్తే వండర్ అనే చెప్పుకోవాలి.

# 'గుంటూరు కారం'.. ఇలా అయితే కష్టం సారూ..



ఎప్పుడు సార్? మీరు పూర్తి చేసేది? అసలు పూర్తి చేస్తారా లేదా మధ్యలోనే ఆపేస్తారా? ఆయనేమో అసలు సినిమాను పక్కనపెట్టి పక్క సినిమాలకు పనిచేస్తుంటారు? ఈయనేమో గ్యాప్? దొరకగానే ఫ్యామిలీతో ట్రిప్? అంటూ ఫారెన్? వెళ్లిపోతుంటారు? ఇప్పటికే అర్థమైపోయి ఉంటుంది కదా.. మహేశ్? బాబు-త్రివిక్రమ్? గురించే ఈ చర్చంత. ఈ ఇద్దరు కలిసి అప్పుడెప్పుడో మొదలు పెట్టారు 'గుంటూరు కారం' సినిమాను. అనౌన్స్? చేసినప్పటి నుంచి అన్నీ ఆటంకాలే. కథలో మార్పులు, చిత్రీకరించిన సీక్వెన్స్?లను పక్కనపెట్టేయడం, ఆ తర్వాత పలు సార్లు షూటింగ్ పోస్ట్ పోన్ అవ్వడం, యాక్షన్ కొరియోగ్రాఫర్లను మార్చడం, నటీనటులు సెట్? అవ్వకపోవడం.. ఇలా ఎన్నో కారణాలు. దీంతో షూటింగ్? కు బ్రేక్ దొరికినప్పుడల్లా మహేశ్?.. ఫారిన్ ట్రిఫ్? అంటూ ఫ్యామీలితో కలిసి చెక్కేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్? బ్రేక్ గ్యాప్? లో ఎన్ని సార్లు వెళ్లి వచ్చారో. ఇప్పుడు మళ్లీ ఆయన వెకేషన్? అంటూ లండన్? బయలుదేరిపోయారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలను బయటకొస్తున్నాయి. దీంతో మళ్లీ గుంటూరు కారంకు బ్రేక్ పడినట్టేనా? అని అంతా అంటున్నారు. ఇలా అయితే గుంటూరు కారం సినిమా ఎప్పటికీ పూర్తి చేస్తారు గురూజీ సార్? అంటూ ప్రశ్నిస్తున్నారు. సినిమా అసలు విడుదల చేసే ఉద్దేశం అని అడుగుతున్నారు. వాస్తవానికి ఇప్పుడు మహేశ్ లేకుండా.. త్రివిక్రమ్? ఇతర పాత్రలపై చిత్రీకరణ చేస్తున్నారా? లేదా అనేది క్లారిటీ లేదు. ఇకపోతే ఈ సినిమాలో మొదట హీరోయిన్?గా పూజా హెగ్డేను ఎంచుకున్నారు. సెకండ్ హీరోయిన్గా శ్రీలీలను తీసుకున్నారు. అయితే ఇప్పుడు పూజాహెగ్డే తప్పుకుంది. దీంతో రెండో హీరోయిన్గా ఉన్న శ్రీలీలను మొదటి హీరోయిన్? గా ఫైనలైజ్ చేశారు. రెండో కథానాయికగా మీనాక్షి చౌదరిని తీసుకున్నారు. మాస్, కమర్షియల్ ఎంటర్టైనర్గా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. 'అతడు', 'ఖలేజా' తర్వాత మహేశ్ – త్రివిక్రమ్ కలిసి చేస్తున్న సినిమా కావడంతో దీనిపై అంచనాలు ఉన్నాయి. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్? పై ఎస్.రాధాకృష్ణ నిర్మిస్తున్నారు. తమన్? సంగీతం అందిస్తున్నారు. ఛాయాగ్రహణం.. పి.ఎస్.వినోద్, కళ... ఎ.ఎస్.ప్రకాశ్ అందిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 13న విడుదల చేస్తామని గతంలో మూవీటీమ్? ప్రకటించింది. చూడాలి మరి ఈ సమయానికి మూవీని రిలీజ్ చేస్తారో లేదో..

# జెనిలియాని మనోళ్లు అంత మాట అన్నారా?



దక్షిణాది అభిమానులు హీరోయిన్లను ఎలా ఆదరిస్తారో చెప్పాల్సిన పనిలేదు. రాష్ట్రం..భాషతో సంబంధం లేకుండా తెరపై కనిపిస్తే చాలు గుండెల్లో పెట్టుకుని ఆరాదిస్తారు. హీరోయిన్లకు అవకాశాల రావడం వెనుక ప్రధాన కారణం కేవలం ఫాలోయింగ్ మాత్రమే. అది ఎలా సాధ్యమైంది అంటే అభిమానం చూపించడం వల్లే సాధ్యమైంది. తెరపై కనిపించిన ప్రతీ ఒక్కరినీ అదరించడం అన్నది సౌత్ లో ఉన్న ప్రత్యేకత. అందులోనూ తెలుగు రాష్ట్రాల్లో అదే అభిమానం మరింత ఎక్కువగా కనిపిస్తుంది. నటుడు..నటి నచ్చారంటే? తమ బిడ్డల్లాగే ఆదరించేంత అభిమానం తెలుగు రాష్ట్రాల్ని మించి ఎక్కడా కనిపించదు. దినదినాన అభమానం పెరుగుతుందే తప్ప! తగ్గుతుంది అన్న సన్నివేశం ఎక్కడా చోటు చేసుకోలేదు.అందులోనూ జెనిలియాని తెలుగు అభిమానులు ఎంతగా ఆదరించారో తెలిసిందే. బొమ్మరిల్లు ఎంతో మంది హృదయాల్లో ఇల్లు కట్టిన అమ్మడికి ఇక్కడ ప్రత్యేకమైన ఫాలోయింగ్ ఉంది. జెనిలియా అంతే హైహార్ట్ ఫ్యాన్స్ ఎంతో మంది ఉన్నారు. టాలీవుడ్ లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. అలాంటి అభిమానం పై జెనిలియా నీళ్లు జల్లేసింది. దక్షిణాది నటీనటులకు నమ్మకమైన అభిమానులుంటారు. ఎలా చూపిస్తారో .. కానీ నేను తెలుగు..తమిళ..మలయాళ భాషల్లో నటిస్తున్నప్పుడు బాలీవుడ్ నుంచి వచ్చి దక్షిణాది సినిమాలు చేస్తుంది అనేవారు. ఎక్కడో నాపై చిన్న చూపు చూపించినట్లు అనిపించేది. భాషా బేధం చూపించినట్లు నా మనసుకు చాలా సందర్భాల్లో అనిపించింది. అయినా సరే నాకు ఆ భాషల్లో సినిమాలు చేయడం ఇష్టం. ఇప్పటివరకూ ఎన్నో సినిమాలు చేసాను. వాళ్ల నుంచి ఎంతో నేర్చుకున్నాను.ఏ భాషలో సినిమాలు రిలీజ్ అయిన వాటిని భారతీయ చిత్రాలుగానే పరిగణిస్తాను. నాకు మాత్రం ఎలాంటి బేధాభిప్రాయాలు లేవు. అందర్నీ సమానంగా చూడటమే తెలుసంటూ చురకలు వేసింది. మరి జెనీలియాకి సౌత్ అభిమానులు అంతగా ఏ సందర్భంలో నొప్పించారో. టాలీవుడ్ నుంచి బాలీవుడ్ కి వెళ్లిన తర్వాత జెనిలియా కొన్నాళ్లకి నటుడు రితేష్ దేశ్ ముఖ్ ని ప్రేమించి పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు కలరు.

# కళ్యాణ్ రామ్ 'డెవిల్' స్టోరీ ఇదే!



నందమూరి కళ్యాణ్ రామ్ కంటెంట్ పరంగా రూట్ మార్చేసి కొత్త స్టైల్లో వెళ్తోన్న సంగతి తెలిసిందే. ఇన్నోవేటివ్ సినిమాలు చేస్తూ తన ఐడెంటిటీనే మార్చేస్తున్నాడు. ఈ రకమైన జర్నీ కళ్యాన్ రామ్ కెరీర్ ని ఎంతో ముందుకు తీసుకెళ్లింది. ఆయనలో ఇప్పుడు అభిమానులు కొత్త నటుడ్ని చూస్తున్నారు. కొన్ని ప్రయత్నాలు సానుకూలంగా లేకపోయినా! ఐడెంటిటీ మాత్రం ప్రత్యేకంగానే హైలైట్ అవుతుంది. ప్రస్తుతం నవీన్ మేడారం దర్శకత్వంలో 'డెవిల్' అనే యాక్షన్ థ్రిల్లర్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో కళ్యాణ్ రామ్ స్పై పాత్రలో పోషిస్తున్నట్లు ఇప్పటికే లీకైంది. అయితే ఆరోల్ ఎలా ఉంటుంది? సినిమా నేపథ్య ఏంటి? ఎలాంటి కథని ఆధారంగా చేసుకుని తెరకెక్కిస్తున్నారు? వంటి విషయాలు ఇన్నాళ్లు గోప్యంగా ఉన్నాయి. తాజాగా సినిమా స్టోరీ లైన్ లీకైంది.స్వాతంత్ర్యానికి పూర్వం మద్రాస్ ప్రెసిడెన్సీ నేపథ్యంలో సాగే కథ ఇది. అప్పటి గూఢచారి వ్యవస్థ ఎలా ఉండేది. ప్రభుత్వాల పనితీరు ఎలా ఉండేది? వంటి అంశాల్ని ఆధారంగా చేసుకుని సినిమా తెరకెక్కిస్తున్నారుట. ఈ కథ పూర్తిగా వాస్తవాలకు చాలా దగ్గరగా ఉంటుందని..కొన్ని వాస్తవం సఘటనల్ని ఆధారంగా చేసుకుని తయారు చేసిన కథగా సమాచారం. ఇందులో కళ్యాణ్ రామ్ బ్రిటీష్ ఏజెంట్ పాత్రలో కనిపించనున్నారు. ఓరహస్యాన్ని చేధించే క్రమంలో ఆయన చేసే సాహసాలు..పోరాట ఘట్టాలు ఆసక్తిరేకెత్తించేలా ఉంటాయని యూనిట్ వర్గాలు అంటున్నాయి. సినిమా ప్రారంభం నుంచి ముగింపు వరకూ కథనం పరుగులు పెట్టించేలా ఉంటుందిట. ప్రేక్షకుడ్ని ఆద్యంత మెప్పిస్తూ..సీట్ ఎడ్జ్ లో కూర్చోబెడుతుందని..అంత ఇంటెన్స్ స్టోరీతో సినిమా ఉంటుందని యూనిట్ వర్గాల నుంచి లీకులందుతున్నాయి. స్పై సినిమాల్లో ఇదొక డిఫరెంట్ సినిమా అవుతుందని చెబుతున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్ రామోజీ ఫిలిం సిటీలో ప్రత్యేకంగా నిర్మించిన సెట్ లో చిత్రీకరిస్తున్నారు. కల్యాన్ రామ్ ఇతర తారాగాణంపై కీలకమైనా యాక్షన్ సన్నివేశాలు షూట్ చేస్తున్నారు. ఈనెలఖరు వరకూ వాటినే చిత్రీకరించనున్నారు. ఈ ఫైట్ సీన్ తో షూటింగ్ మొత్తం పూర్తవుతుందని.. గుమ్మడికాయ కొట్టేసి ముగింపు పలికేస్తారని సమాచారం.

# "బ్రో" ట్రైలర్ పై అందరిలో ఆసక్తి.!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అలాగే సాయి ధరమ్ తేజ్ లు హీరోలుగా దర్శకుడు సముద్రఖని తెరకెక్కిస్తున్న సాలిడ్ ఎమోషనల్ అండ్ డివోషనల్ ఎంటర్టైనర్ చిత్రం 'బ్రో ది అవతార్'. మరి టైటిల్ మోషన్ పోస్టర్ నుంచి మంచి బజ్ ని సెట్ చేసుకున్న ఈ చిత్రం ఈ జూలై 28న రిలీజ్ కి రాబోతుండగా ఫైనల్ గా అయితే ఈ సినిమా ట్రైలర్ కి ఇప్పుడు సమయం ఆసన్నం అయ్యింది.ఇక ఈ సాయంత్రం రిలీజ్ కానున్న ఈ ట్రైలర్ పై అయితే మంచి అంచనాలు ఇపుడు ఫాన్స్ లో నెలకొన్నాయి. టీజర్ తర్వాత దర్శకుడు సముద్రఖని పవన్ సహా సాయి తేజ్ లు ఎలా ప్రెజెంట్ చేశారు. ఇంకా ఎలాంటి కొత్త ఎలిమెంట్స్ తో ట్రీట్ ఇస్తారో అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అలాగే సంగీత దర్శకుడు థమన్ స్కోర్ పై కూడా మంచి అంచనాలు ఉన్నాయి. ఇక ఈ చిత్రానికి అయితే త్రివిక్రమ్ మాటలు, స్క్రీన్ ప్లే సహకారం అందించగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వారు అయితే నిర్మాణం వహించారు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
——డా. బి.ఆర్ అంబేడ్కర్
BUSSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
మాస్టర్ కీ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
——డా. బి.ఆర్ అంబేడ్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989